జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 01 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 23 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , తిథి: త్రయోదశి - 06:58:20 వరకు నక్షత్రంపూర్వఫల్గుణి - 15:21:17 వరకు కరణంతైతిల - 06:58:20 వరకు, గర - 19:00:31 వరకు పక్షంశుక్ల యోగంగణ్డ - 15:40:18 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

**తక్షణమే సమస్య పరిష్కరించండి**

**కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ**

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మిగతా1 2లో..

## 2న శ్రీ హనుమాన్ జయంతి

**హైదరాబాద్‌లో భారీగా శోభాయాత్ర**

**సమీక్షించిన వివిధ శాఖల అధికారులు**

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): ఏప్రిల్ 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా 'వీర హనుమాన్ విజయ

మిగతా 2లో..



# ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు



### ఆయుధ నిల్వల డిపోపై దాడి

### 31వ రోజుకు చేరుకున్న ఇరాన్ యుద్ధం

### సెకనుకు సుమారు 9.8 లక్షలు ఖర్చు చేస్తున్న అమెరికా

టెహ్రాన్,మార్చి31(ప్రజాజ్యోతి): ఇరాన్ అణు కేంద్రక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర దాడులు చేసింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడింది. రెండు వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో దాడులు చేయడంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పంచుకున్నారు. అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ఇస్ఫహాన్‌లో

మిగతా 12లో..

## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసివి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు.

మిగతా 12లో..

# ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

### సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ

### అభివృద్ధిపై ప్రజలకు అవగాహన

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

### కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్దిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు,

మిగతా 2లో..

## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో..




## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

- ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు
- అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు
- మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత

తిరువనంతపురం,మార్చి31(ప్రజాజ్యోతి): కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన

మిగతా 12లో..

## అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం

- అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు
- కేరళ ప్రచారం కోసం 30నే అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు



హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు,

మిగతా 12లో..

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

**4న విచారణకు హాజరు కావాలని ఆదేశాలు**

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు.

మిగతా 12లో..

## మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

**నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన**

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్

మిగతా 12లో..

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

**తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం**

**మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**



హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు

మిగతా 2లో..

# సంపాదకీయం

## భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్దతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷–రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

మొదటిపేజీ తరువాయి..

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఏప్రిల్ 2 నుంచి గ్రామ సభలు, వార్డు విభాగాల మధ్య సమన్వయం ఎంతో కీలకమని సిఎస్ పునరుద్ఘాటించారు. కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా సక్రమంగా అమలు చేయాలని జిల్లా



పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷–రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సభలను కచ్చితంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఈ సభలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలు, పురోగతిపై మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలియజేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సభల సందర్భంగా లబ్దిదారుల అభిప్రాయాలను సేకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఫీల్డ్ స్థాయిలో అమలు, ప్రజల భాగస్వామ్యం, కలెక్టర్లను కోరారు. అనంతరం ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ గ్రామ సభలలో అనుసరించాల్సిన కార్యకలాపాల క్రమాన్ని కలెక్టర్లకు వివరించారు. అన్ని జిల్లాల్లో సమావేశాలు ఒకే విధంగా, సమర్థవంతంగా జరిగేందుకు నిర్మిత అజెండాను ఆయన వివరించారు. కాగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ / అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి మాట్లాడుతూ వార్డు సభల సందర్భంగా 100 శాతం పన్ను వసూళ్లు సాధించిన మున్సిపల్ సిబ్బందిని సత్కరించాలని సూచించారు. ఇది పట్టణ పాలనలో ఉత్తమ పనితీరును గుర్తించి ప్రోత్సహించడానికి చేపట్టిన చర్య అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు ప్రసంగిస్తూ ఏప్రిల్ 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న హెల్త్ వీక్ గురించి కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

మొదటిపేజీ తరువాయి..

మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు.

ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర



తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## 2న శ్రీ హనుమాన్ జయంతి

మొదటిపేజీ తరువాయి..

యాత్ర' నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గత 22 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ భారీ శోభాయాత్ర.. ఈ ఏడాది కూడా కర్మన్ ఘాట్ నుండి ప్రారంభమై గౌలిగూడ రామ్ మందిరం చేరుకుంటుంది. అక్కడి నుండి సికింద్రాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ భారీ యాత్రను పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, వీహెచ్‌పీ / భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు. యాత్ర సాగే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం అధికారులు గౌలిగూడ రామ్ మందిరం నుండి అఫ్జల్ గంజ్ మీదుగా తాడ్ బండ్ వరకు రూట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్, పలు హిందూ సంఘాల నాయకులు పోలీసులకు కొన్ని ముఖ్యమైన విజ్ఞప్తులు చేశారు. గతంలో అబిడ్స్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి యాత్రకు ఆటంకం కలిగించారని, ఈసారి అలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అలాగే యాత్ర ముగిసే వరకు ఏర్పాటు చేసిన కాషాయ జెండాలను, అలంకరణలను తొలగించవద్దని విన్నవించారు. గణెళిష్ ఉత్సవాల తరహాలోనే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా పండుగ వాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని అధికారులను కోరారు.

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

మొదటిపేజీ తరువాయి..

లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## పీఆర్సీ, డీఏలు విడుదల చేయాలి

### లేకుంటే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం

### పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్

నల్లగొండ,మార్చి31(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పీఆర్సీ, డీఏలను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా కులగణన రెమ్యూనరేషన్ ఇవ్వలేదని, కంటి తూడుపుగా గత సంవత్సర ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యూయేషన్ డబ్బులు విడుదల చేస్తున్నారని, అలా కాకుండా పూర్తి స్థాయిలో అందజేయాలని లేని పక్షంలో పదో తరగతి స్పాట్ బహిష్కరిస్తామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. నల్లగొండతో పాటు పలు ప్రాంతాలోని పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంగళవారం రాత్రి వరకు పీఆర్సీ, డీఏ, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. కుల గణన చేసిన సర్వే రెమ్యూనరేషన్స్ సహితం ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, నల్లగొండ ఎంఈఓ కత్తుల అరుంధతి, పీఆర్టీయూ నల్లగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల భాస్కర్ గౌడ్, బొడ్డు నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

మొదటిపేజీ తరువాయి..

జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 - 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

### రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియా , అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది. రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను ప్రతిష్టించారు. ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ-మియాపూర్ ప్రధాన రహదారిపై హైడ్రా కీలక చర్యలు తీసుకుంది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు. ఈ ఆక్రమణల వల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అయితే, ఈ కూల్చివేతలు ఆకస్మికంగా కాకుండా, రెండు నెలల ముందే నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారమే నిర్వహించినట్లు హైడ్రా వెల్లడించింది. దీనితో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభించింది.

ఘటకేసర్ పరిధిలోని అవుషాపూర్‌లో 1440 గజాల విలువైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించింది. ఒక లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమార్కులు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న హైడ్రా బృందం వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ పార్కు స్థలమని బోర్డులు ఏర్పాటు చేసింది.

# మండల సమస్యలపై మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

- జైపూర్ అభివృద్ధిపై వినతి సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకటస్వామి



**జైపూర్ మార్చి 31 ప్రజాజ్యోతి :** జైపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రాష్ట్ర మంత్రి వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ శ్రావణ్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి హైదరాబాదులోని మంత్రి నివాసానికి వెళ్లి మండలంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా గ్రామాల్లో మౌలిక వసతుల లోపం,రహదారుల దుస్థితి, తాగునీటి సమస్యలు,విద్యా సదుపాయాల కొరత వంటి అంశాలను వివరించారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.వివరాలను శ్రద్ధగా విన్న మంత్రి వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబల్ల రవి రెడ్డి, మంతెన లక్ష్మణ్,అంబల్ల సంపత్ రెడ్డి,అరిగెల శ్రీనివాస్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎవరు ఏప్రిల్ ఫూల్?






**మంచిర్యాల, 31, మార్చి (ప్రజా జ్యోతి) :** కుల,మత,జాతి బేధాలు లేకుండా దేశ విదేశాల్లో యువతి, యువకులు ఎదుటి వ్యక్తిని ఆట పట్టించడం ఏప్రిల్ మొదటి తేదీన 'ఏప్రిల్ ఫూల్ డే'గా జరుపుకుంటున్నారు. ఇది ఒక పండుగ కాదు, కేవలం వినోద కాలక్షేపం కొరకు మాత్రమే జరిపే సంబరం. బంధు, మిత్రులను గేలి చేయడం, ఒకరినొకరు ఎగతాళి చేయడం ఆనంద కరమైన విషయం. ఈ సంబరం వెనుక ఒక కథ దాగి ఉంది. బ్రిటిష్ రాజు రిచర్డ్కు బొహిమియా రాణి1381 మార్చి 32వ తేదీ నాడు వివాహ నిశ్చితార్థం అని ప్రకటించడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని ప్రజలు వేడుకలు ప్రారంభించారు.కానీ క్యాలండర్లో మార్చి 32 వ తేదీ ఉండదని తెలుసుకోలేక ప్రజల దృష్టిలో బ్రిటిష్ రాజు ఫూల్ కావడం జరిగింది. ఈ ఏప్రిల్ ఫూల్ పేరుతో ప్రముఖ హిందీ నటుడు షమ్మీ కపూర్ కథానాయకుడిగా ఒక చిత్రం కూడ1964లో విడుదల కాబడింది. తెలుగులో ప్రముఖ హాస్య నటుడు రాజేంద్ర ప్రసాద్ నటించిన ఏప్రిల్ 1 విడుదల అనే సినిమా వచ్చింది. ఈ ఏప్రిల్ ఫూల్ డే ప్రాక్టికల్ జోకుల కొరకు ప్రముఖ అమెరికన్ హాస్య రచయిత అలెన్ స్మిత్ 1953 కంప్లీట్ ప్రాక్టికల్ జోకర్ అనే పుస్తకం రచించాడు. ఏప్రిల్ ఫూల్ డే ప్రాక్టికల్ గా లేనిది,ఉన్నది లేనట్లుగా భ్రమలకు గురి చేయడం,ఎదుటి వ్యక్తిని తికమక పెట్టడం, భయపెట్టడం, చిలిపి చేష్టలు చేయడం చేస్తుంటారు. ఈ రోజు బంధు మిత్రులకు సెల్లో గొంతు బాష మార్చి మాట్లాడంతో ఎదుటి వ్యక్తి కంగారుగా గుర్తు పట్టక పోవడం నీవు ఏప్రిల్ ఫూల్ అని సంభోదిస్తూ సంతోషం వ్యక్తపరచుకోవడం జరుగుతుంది. కానీ ఈ ఆట పట్టించడం ఎదుటి వ్యక్తి ఇష్టపూర్వకంగా జరగాలి, అంతేకాని కొంత మంది సున్నిత మనసు ఉన్న వారితో ఈలాంటి ఫూల్ డే తో ఆట పట్టించే పనులు చేయరాదు.ఈ మధ్యన కాలేజీలలో ర్యాంగింగ్ వలన కొంతమంది విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకోవడం బాధాకరం.అలాగే హిందు పురాణాల్లో కూడా ఇటు వంటి ఎగతాళి, హేళన చేసిన సంఘటనలు ఉన్నాయి. మహా భారతంలో మయ సభలో దుర్యోధనుడు జారీ పడటం చూసి ద్రౌపది నవ్వడం ఆ అవమానం భరించలేక దుర్యోధనుడు నిండు సభలో ద్రౌపదిని వివస్త్రగా చేసే చర్య వలన కురుక్షేత్ర యుద్ధానికి నాందిగా మారిందని తెలుసుకోవాలి. శ్రీకృష్ణుడు గోపికల వస్త్రాలు దొంగలించడం కూడ ఒక రకంగా ఫూల్ చేయడమే, మొదటి సంఘటన హాస్యంతో కూడిన చర్య వలన పరాభవం పొందిన దుర్యోధనుడు యుద్ధానికి కాలు దువ్వడం, రెండవ ఘటన లో శ్రీకృష్ణుడు వస్త్రాలు దొంగలించడంతో గోపికలు చిలిపిగా భావించడంలో ఒక ఘటన విషాదంతో,మరి ఒకటి వినోదంతో ముగిసిందని భావించాలి. రామాయణంలో మారీచుడు బంగారు జింకగా మారడం సీత ఆ బంగారు జింక కావాలని అడిగిన వెంటనే లక్ష్మణుడు దాని వెంట పరుగెత్తడం కూడ ఏప్రిల్ ఫూల్ లాంటిదే, దీని వలన రామ,రావణ యుద్ధం వలన ఏమి జరిగిందో మనకు తెలుసు.ఈ ఆధునిక కాలంలో ప్రతి రోజు సామాన్య ప్రజలు నీకు లాటరీ వచ్చిందని, విదేశీ పర్యటనలకు మీ మొబైల్ నంబర్ ఎన్నిక కాబడిందని, మొబైల్, బ్యాంక్ ఖాతాలు హ్యాక్ కాబడుతున్నాయి. కాబట్టి డబ్బులు పోగొట్టుకోవడం, మీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని ప్రతి రోజు మెసేజులు రావడం చూస్తే ప్రజలు కేవలం ఏప్రిల్ ఒకటో తేదీ కాకుండా ప్రతి రోజు ఫూల్ కాబడుతున్నారు. వ్యాపారస్తులు బంపర్ ఆఫర్, డిస్కౌంట్ సేల్స్ ఎమ్మార్పీ ధరల కంటే తక్కువ ఒకటి కొంటె ఒకటి ఉచితం లాంటి ప్రకటనల వెనుక దాగి ఉన్న రహస్యం తెలుసుకోలేక ప్రజలు ప్రతి క్షణం ఫూల్ చేబడుతున్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో చేసే వాగ్దానాలు,హామీలు, నిరుద్యోగ భృతి, ఉచిత ఇండ్లు, కోటి ఉద్యోగాల సృష్టి, ఫించన్లు పెంచుతామని, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని చేసిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల దృష్టిలో నాయకులు,నాయకుల దృష్టిలో ఓటర్లు ఫూల్‌గా మిగిలి పోతున్నారని ఆళవందార్ వేణు మాధవ్ వివరించారు.

# జిల్లా ప్రైవేట్ జిల్లా స్కూల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా పీజే సాబు కుమార్



**ఖానాపూర్ మార్చి 31 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా పీ.జే.సాబు కుమార్ ఇటీవల జరిగిన జిల్లా ప్రైవేట్ స్కూల్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్ పడాల ప్రభాకర్ రావులు ప్రకటించడం పట్ల ఖానాపూర్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఖానాపూర్ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ పి.జె. సాబు కుమార్ ప్రకటించారు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇచ్చిన పదవిని ప్రైవేటు పాఠశాల యజమాన్యా సమస్యల పట్ల జిల్లా కార్యవర్గానికి చేదోడు వాదోడుగా ఉంటూ కలిసి పని చేస్తానని అన్నారు.

# సహకార ఇంచార్జ్ అధికారిని సన్మానించిన టి.ఎన్.జి. ఓ. యస్ నాయకులు



**ఆదిలాబాద్ టౌన్, మార్చి 31 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా సహకార శాఖ ఇంచార్జి అధికారిగా మాదస్తు సత్యనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సహకార ఇంచార్జి అధికారి మాట్లాడుతూ సహకార శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనువంత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సహకార శాఖ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నవీన్ కుమార్, సీనియర్ ఇన్స్పెక్టర్ దినేష్, నయీం, సంజయ్, నరేష్ కృష్ణ రెడ్డి, సంజయ్, మహిళా ఉద్యోగులు దేవు బాయి, ఆశ జ్యోతి, శశికళ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు



మంచిర్యాలలో

పెన్షన్ పెంపు కోసం దేశవ్యాప్తంగా ఆందోళనలు



న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద



హైదరాబాదులో



భూపాలపల్లి

**మంచిర్యాల, 31, మార్చి (ప్రజా జ్యోతి) :** సింగరేణి చరిత్రలోనే కాకుండా భారత బొగ్గు గనుల రంగ చరిత్రలో అరుదైన ఘటనగా వేలాది మంది విశ్రాంత బొగ్గు కార్మికులు తమ హక్కుల కోసం వీధులెక్కారు. సింగరేణి వ్యాప్తంగా శ్రీరాంపూర్ మంచిర్యాల మందమర్రి రామకృష్ణపూర్, బెల్లంపల్లి గోలేటి, వరంగల్ భూపాలపల్లి తదితర అన్ని ప్రాంతాల్లో నిరసనలతో హోరెత్తించారు. తాము పొందుతున్న తక్కువ పెన్షన్‌తో జీవన భారం మోయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఇదే సమయంలో తెలంగాణతో పాటు దేశంలోని పలు బొగ్గు ప్రాంతాల్లోనూ నిరసనల జ్వాలలు చెలరేగాయి. ప్లకార్డులు, ఫ్లెక్సీలతో తమ డిమాండ్లను ప్రజలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తూ వయస్సు మీద పడినా వెనుకడుగు వేయకుండా విశ్రాంత కార్మికులు కదం తొక్కడం విశేషం. ఈ నిరసనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. మీడియా ద్వారా మరియు వినతిపత్రాల రూపంలో ఈ సమస్యలు ప్రధానమంత్రి దృష్టికి వెళ్లినట్లు సమాచారం. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి సహా సంబంధిత రాష్ట్రాల మంత్రులకు కూడా ఈ ఆందోళనల వివరాలు చేరాయి.

**పాత పింఛన్ పథకం -- ప్రస్తుత కష్టాలు.... :**

1998లో అమల్లోకి వచ్చిన బొగ్గు గనుల పెన్షన్ పథకం ప్రకారం, పదవీ విరమణ సమయంలో ఉద్యోగి పొందిన చివరి పది నెలల సగటు ప్రాథమిక వేతనం మరియు కరువు భత్యంలో 25 శాతం మొత్తాన్ని పింఛనుగా నిర్ణయించారు. అయితే ఈ పెన్షన్ స్థిరంగా ఉండటంతో సంవత్సరాల తరబడి పెరుగుదల లేకుండా అదే మొత్తంలో చెల్లిస్తున్నారు. 1998లో పదవీ విరమణ చేసిన కార్మికులకు కేవలం వెయ్యి రూపాయల పింఛన్ మాత్రమే లభిస్తుండగా, నేటి ధరల ప్రకారం అది పూర్తిగా తగినది కాదని బాధితులు అంటున్నారు. ప్రస్తుతం పదవీ విరమణ పొందుతున్న వారికి మాత్రం 15 వేల నుంచి 20 వేల రూపాయల వరకు పింఛన్ లభిస్తోంది. దీంతో పాత, కొత్త పింఛనుదారుల మధ్య తీవ్రమైన అసమానత నెలకొంది.

**లక్షలాది కుటుంబాలపై ప్రభావం....... :**

సింగరేణిలో సుమారు 84 వేల మంది, కోల్ ఇండియాలో సుమారు నాలుగున్నర లక్షల మంది బొగ్గు పింఛనుదారులు ఉన్నారు. వీరిపై ఆధారపడిన కుటుంబ సభ్యులను కలిపితే దాదాపు కోటిన్నర మంది ప్రజల జీవనాధారం ఈ పింఛన్‌పైనే ఆధారపడి ఉంది.

**అమలు కాని సమీక్ష నిబంధనలు.....:**

పింఛన్ పథకంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమీక్ష చేసి సవరణలు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ, అది ఇప్పటివరకు అమలు కాలేదని విశ్రాంత ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అదనంగా, వీరికి రాష్ట్ర ప్రభుత్వాల వృద్ధాప్య పింఛన్ కూడా అందడం లేదు.

**పది వేల కనీస పింఛన్ డిమాండ్.... :**

కనీసం నెలకు పది వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇప్పటివరకు వందకు పైగా పార్లమెంట్ సభ్యులకు, కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రధానమంత్రికి కూడా పలుమార్లు లేఖలు రాసినా స్పందన లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఐదేళ్లుగా కొనసాగుతున్న పోరాటం.... :**

గత ఐదేళ్లుగా కోల్‌కత్తా, వారణాసి, నాగ్‌పూర్, కొత్తగూడెం, గోదావరిఖని వంటి బొగ్గు ప్రాంతాల నుంచి వచ్చిన పింఛనుదారులు న్యూఢిల్లీలో నిరంతరంగా ధర్నాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఐదేళ్లకు జరిగే వేతన ఒప్పంద చర్చల్లో తమ సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.

**పెన్షన్ ఫండ్‌లో లోటు -- తాత్కాలిక ఊరట :**

విశ్రాంత ఉద్యోగుల ఆందోళనల ఫలితంగా 2017లో ప్రతి టన్ను బొగ్గు అమ్మకాలపై 10 చెల్లింపును పెన్షన్ ఫండ్‌కు జమ చేయడం ప్రారంభించారు. తాజాగా 2025 ఏప్రిల్ నుంచి దీనిని రూ.20కు పెంచడంతో కొంత ఊరట లభించింది. సింగరేణి సంస్థలోనే నెలకు అధికారులు .27.59 కోట్లు, ఉద్యోగులు .213.45 కోట్లు తమ వేతనాల నుంచి పెన్షన్ ఫండ్‌కు జమ చేస్తుండగా, యాజమాన్యం కూడా సమానంగా వాటా చెల్లిస్తోంది. మొత్తం నెలకు సుమారు రూ.482.08 కోట్లు ఫండ్‌లో చేరుతున్నాయి.

**ద్రవ్యోల్బణం పెరుగుదల -- పింఛన్ తగ్గుదల.....:**

ఒకవైపు ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుతుండగా, మరోవైపు పింఛన్ మాత్రం స్థిరంగా ఉండటం వల్ల విశ్రాంత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేసి దేశానికి వెలుగు నిచ్చిన తాము వృద్ధాప్యంలో నిర్లక్ష్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యేక ఫండ్, చట్టసవరణలపై డిమాండ్ :** కోల్ మైన్స్ పెన్షన్ కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన 2025 ముసాయిదా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి సమగ్ర చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం ఉద్యోగులు, యాజమాన్యాల వాటాలపై ఆధారపడే విధానం దీర్ఘకాలంలో నిలవదని నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.

**ముగింపు :** జీవితాంతం కష్టపడి పనిచేసిన బొగ్గు కార్మికులు ఇప్పుడు గౌరవప్రదమైన జీవితం కోసం పోరాడుతున్నారు. వారి న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్ని వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# పోలీసుల సేవలు మరువలేనివి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల



**ఖానాపూర్ మార్చి 31(ప్రజా జ్యోతి) :** సమయం సందర్భాలను పక్కనపెట్టి అహర్నిశలు కృషి చేస్తున్న శాఖ పోలీస్ శాఖ అని ఇందులో సుదీర్ఘంగా 30 నుంచి 40 సంవత్సరాలు సర్వీస్ చేసి విరమణ పొందిన ఎఎస్ఐలు శంకర్, మారుతి,నారాయణరెడ్డి లను నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల మంగళవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి ఏఎస్ఐ స్థాయి వరకు ప్రమోషన్లు అనేక సేవలందించిన ఏఎస్ఐ ల గుర్తింపు మరువలేనిదని అన్నారు జిల్లాలోని లోకేశ్వరం భైంసా రూరల్ లక్ష్మణ్ చందా పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా చెరి వివిధ స్టేషన్లో గుర్తింపు స్థాయి సేవలందించి పదవి విరమణ పొందిన అధికారులు పూర్తిస్థాయిలో ఆయురారోగ్యాలతో ఉండాలని వారికి రావలసిన శాఖ పర బెనిఫిట్స్ త్వరలో అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు యూసుఫ్ అలీ, పోలీసు ఆఫీసర్స్ అధ్యక్షులు విరాసత్ అలీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

- బహుజన కూలి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల వెంకన్న



**ఖానాపూర్ మార్చి 31 (ప్రజాజ్యోతి) :** సోమవారం ఈదురు గాలులతో అకాల బీకర వర్షంతో నష్టపోయిన జిల్లా రైతాంగాన్ని కౌలు రైతుల్ని నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బహుజన కూలి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల వెంకన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు పంటలు వడగళ్ల వానలతో మామిడి, మొక్కజొన్న ఆరబోసిన పసుపు పంటలకు తీవ్రంగా నష్టం కలిగిందని దీనికి సొంత సాగు చేస్తున్న రైతులతో పాటు కవులు రైతులకు సైతం ఎకరాన 50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు మొక్కజొన్న పంట చేలలోనే ఒరిగిపోగా పసుపు చేతుకొచ్చి ఆరబోసిన సమయాల్లో పచ్చి ముద్దాకాగా మామిడి తోటలో మామిడి పంటతోపాటు పిందెలు పూత రాలిపోయి కవులు రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గాల్లో నీ అన్ని మండల గ్రామాల్లో పూర్తిస్థాయిలో వ్యవసాయ అధికారులతో సర్వేలు నిర్వహించి నష్టపోయిన ప్రతి రైతుకు కౌలు రైతుకు పారదర్శకంగా నష్టపరిహారం అందించాలని బహుజన కూలి రైతు సంఘం రాష్ట్ర నాయకులు పసుపుల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.


# పవర్ ప్లాంట్ పక్కనే పాఠశాల లేక విద్యా కష్టాలు

## విద్యుత్ ఉత్పత్తి పెద్దది విద్య మాత్రం శూన్యం



**జైపూర్ మార్చి 31 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలో విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ఉన్నప్పటికీ, గ్రామాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.విద్యా రంగంలో కనీస సదుపాయాలు కూడా కల్పించలేకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి సమీపంలోనే విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ పనిచేస్తున్నప్పటికీ, ప్లాంట్ ఆధ్వర్యంలో ఒక పాఠశాల కూడా నిర్మించలేకపోయారని గ్రామ పెద్దలు ఆరోపిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు నిర్మిస్తున్నారు.ఇక్కడ మాత్రం అలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం విచారకరమని అంటున్నారు.పెగడపల్లి గంగిపల్లి ఎల్కంటి తో పాటు ఇతర పరిసర గ్రామాల పిల్లలు చదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న పిల్లలు ప్రతిరోజూ కిలోమీటర్ల దూరం ప్రయాణించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను చదువు మానిపించాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.గ్రామానికి ఇంత పెద్ద పరిశ్రమ ఉన్నా, మాకు ఉపయోగం ఏమీ లేదు. కనీసం పిల్లల భవిష్యత్తు కోసం ఒక పాఠశాలైనా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్లాంట్ వల్ల కలిగే కాలుష్యం, పర్యావరణ ప్రభావాలు భరిస్తున్న స్థానికులకు, ప్రతిఫలంగా అభివృద్ధి కార్యక్రమాలు అందించాల్సిన బాధ్యత సంస్థపై ఉందని వారు సూచిస్తున్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి మౌలిక వసతులపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,మండలంలో పాఠశాల నిర్మాణం చేపట్టి, స్థానిక పిల్లలకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు అవాస్తవం




**మంచిర్యాలరూరల్ మార్చి 31 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం జరిగిన సందర్భంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు అవాస్థాలు మాట్లాడి ప్రజలను పక్కదారి పట్టించే విధంగా మాటల గారడి చేశారని మేయర్ ధర్ని మధుకర్ అగ్రహించారు. ఇటీవల ప్రవేశపెట్టిన కార్పొరేషన్ బడ్జెట్‌లో ప్రజా సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలను విస్మరించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించడం బాధాకరం.ఈఆరోపణలకు మేయర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎప్పుడూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తైబజార్ అంశాన్ని బడ్జెట్‌లో పొందుపరచకపోవడానికి కారణం అక్కడ వ్యాపారం చేసే బీద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూడడమేనని తెలిపారు.బడ్జెట్‌లో చేర్చినట్లయితే మున్సిపల్ కార్పొరేషన్‌కు కొన్ని రుసుములు విధించాల్సి వచ్చే అవకాశం ఉందని, దీంతో చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని వివరించారు.అందుకే బజార్ నిర్వహణను బడ్జెట్‌లో ప్రత్యేకంగా పొందుపరచలేదని చెప్పారు.కార్పొరేషన్ కార్యకలాపాల కోసం అవసరం అయ్యే జిరాక్స్ ల కోసం 12లక్షల50వేలు కేవలం అంచనా బడ్జెట్ మాత్రమేనని తెలిపారు.2024--25 సంవత్సరానికి సుమారు రూ.2 లక్షల24 వేల వరకు మాత్రమే అవసరమైందని, గత ఏడాది చేసిన ఖర్చుల ఆధారంగా 2025--26 సంవత్సరానికి సుమారు రూ.12 లక్షల 10 వేల మేర ఖర్చు అయిందని.ఎన్నికల సమయంలో అవసరమైన పనులు,, సరఫరా ఏర్పాట్ల కోసం ఈ నిధులు వినియోగించబడినట్లు వివరించారు.అనవసర ఖర్చులు జరిగాయనే ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు.పట్టణ ప్రణాళిక నిధుల విషయంలో కూడా ప్రతిపక్షం చేస్తున్న వ్యాఖ్యలు అసత్యమని మేయర్ తెలిపారు.గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎంత,వాటిని ఎక్కడ వినియోగించారో ప్రతిపక్ష నాయకులే ప్రజలకు వివరించాలని సవాలు చేశారు.మున్సిపల్ కార్పొరేషన్ పారదర్శకంగా పని చేస్తోందని,ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనాలకే వినియోగిస్తామని అన్నారు. అదే సమయంలో పట్టణంలో కుక్కలు,కోతుల బెడద ఉందని ప్రతిపక్షం ఆరోపించింది.ఈసమస్య మంచిర్యాల కార్పొరేషన్‌కే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉందని పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు.వీధికుక్కల నియంత్రణ,కోతుల సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు.త్వరలో ఈసమస్యపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రజలకు ఉపశమనం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- ఉద్యమకారుడు కిరణ్ రెడ్డి డిమాండ్



**నేరడిగొండ, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** 2001 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రతి ఉద్యమకారుడిని ప్రభుత్వం గుర్తించి, వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని కుమారి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు కుంట కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ఆవిర్భావం నుండి ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నామని గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వేదికగా జరిగిన పోరాటాల నుండి, కరీంనగర్, వరంగల్ బహిరంగ సభల వరకు ప్రతిచోటా జై తెలంగాణ నినాదంతో ముందుకెళ్లామని వివరించారు.

**ఉద్యమ జ్ఞాపకాలను నెమరవేస్తూ...**

గతంలో జరిగిన వంటా-వార్పు, మానవహారాలు, రైలు రోకోలు, రాస్తారోకో కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా కుమారి గ్రామం నుండి మండల కేంద్రం వరకు 100 మందితో పాదయాత్ర చేపట్టామని, రైతులతో కలిసి 500 ఎడ్లబండ్లతో నిర్వహించిన 10 కిలోమీటర్ల భారీ ర్యాలీ అప్పట్లో సంచలనం సృష్టించిందని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో నేరడిగొండ టోల్ ప్లాజా వరకు ఉచిత బస్సు ప్రయాణాలు చేసినందుకు తమపై పోలీసు కేసులు కూడా నమోదయ్యాయని, వాటికి సంబంధించిన సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడ ధూంధాం కార్యక్రమాలు జరిగినా తమ గళాన్ని వినిపించామని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తనతో పాటు తన గ్రామంలో సుమారు 100 మందికి పైగా నిజమైన ఉద్యమకారులు ఉన్నారని, వారందరికీ ప్రభుత్వం వెంటనే.

- ప్రత్యేక గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి.
- ఇళ్ల స్థలాలు కేటాయించి, నెలవారీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి. - ప్రతి ఉద్యమకారుడికి రూ. 25 లక్షల వరకు టర్మ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

తెలంగాణ సమాజం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు

## జిల్లా ఎస్పీ జానకి, రోడ్డు భద్రతపై సూచనలు

మహబూబ్ నగర్ మార్చి 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి హాజరై ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలను ప్రారంభించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఆటోలకు ట్రాఫిక్ నంబర్లు ఏర్పాటు



చేయడం ద్వారా డ్రైవర్లకు గుర్తింపు సులభమవుతుందని, ప్రయాణికులు మరిచిపోయిన వస్తువులను తిరిగి అందించడం కూడా సులభమవుతుందని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ వినియోగం చూపుపై ప్రభావం చూపి ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలని సూచించారు. అలాగే పార్కింగ్ మరియు బస్ స్టాండ్ ప్రాంతాల్లో వాహనాలను సింగిల్ లైన్‌లో నిలపాలని ఆదేశించారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన ఆటో డ్రైవర్లకు కళ్లజోళ్లు త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు మంచి పేరు సంపాదించి ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని కోరారు. రోడ్డు భద్రత – మనందరి బాధ్యత సురక్షితంగా ప్రయాణిద్దాం – సురక్షితంగా గమ్యాన్ని చేరుదాం అని సూచించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిబ్బందికి రెండు నెలల పాటు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు ముందుకు వచ్చిన "మునాఫ్ మిల్క్ పాయింట్" (విఎన్ఆర్ డెయిరీ) యజమాని మొహమ్మద్ మునాఫ్‌ను ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు భాస్కర్ రెడ్డి, బాల్య నాయక్‌తో పాటు సుమారు 100 మంది ఆటో డ్రైవర్లు మరియు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి, సామరస్యమే లక్ష్యం – పండుగలను ప్రశాంతంగా జరుపుకుందాం

మహబూబ్‌నగర్, మార్చి 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్పష్టం చేశారు. హిందూ, ముస్లిం మరియు ఇతర మతాల పెద్దలు పెద్ద ఎత్తున హాజరైన ఈ సమావేశం సౌహార్ద వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండుగలు జిల్లాలో ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఇదే విధంగా రాబోయే హనుమాన్ జయంతి, బక్రీద్ పండుగలను కూడా పరస్పర గౌరవంతో, మతసామరస్యంతో నిర్వహించాలని సూచించారు. పండుగల సందర్భంగా ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాల నిర్వహణకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియా పై హెచ్చరిక: సోషల్ మీడియా వేదికలలో తప్పుడు ప్రచారం, వదంతులు వ్యాప్తి, మతపరమైన



విద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలు షేర్ చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని అల్లర్లు, గొడవలు సృష్టించడం, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తులకు హాని కలిగించే చర్యలకు పాల్పడితే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం జిల్లాలో ఇటీవల జరిగిన పండుగలను సమీక్షించడం మరియు భవిష్యత్తులో కూడా శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడం అని తెలిపారు. ఇప్పటికే పండుగలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అన్ని మతాల పెద్దలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్, రూరల్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు మరియు వివిధ మతాల పెద్దలు పాల్గొన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శంకర్ నాయక్

గండీడ్ మార్చ్ 31 (ప్రజా జ్యోతి) బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శంకర్ నాయక్ నియమించడం జరిగింది ఆయన బిజెపి మండల అధ్యక్షుడు నుండి ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహిస్తూ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎదగడం గర్వకారణమని మండల



అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గీరమని శ్రీనివాస్ కుడుముల రాజు మల్కయ్య నరహరెడ్డి రఘు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# గద్వాల పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మార్చి 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా కేంద్రమైన గద్వాల పట్టణ అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు,పురపాలక సంఘం అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వాల మునిసిపాలిటీ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం స్థానిక అక్షయ బంకిట్ హాల్లో పుర చైర్ పర్సన్ జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో పాటు ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల అనంతరం నిర్వహిస్తున్న మొదటి బడ్జెట్ సమావేశం కావడంతో నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు.గద్వాల మునిసిపాలిటీ ఆస్తిపన్నుల వసూళ్లలో లక్ష్యం కంటే ఎక్కువగానే వసూలు చేయడంతో పర్ఫార్మెన్స్ గ్రాంట్స్ కు ఎంపిక కావడం జరిగిందని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అభినందించారు.ప్రభుత్వం నుంచి గద్వాల మునిసిపాలిటీకి రూ.8.5 కోట్ల స్టాంపు డ్యూటీ నిధులు రావాల్సి ఉందని,ఇతర ఆదాయ మార్గాల్లో రూ.23 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనల కట్టుదిట్ట అమలు,పార్కుల నిర్వహణ,పట్టణ సుందరీకరణ,తదితర అభివృద్ధి పనులు చేయాల్సి ఉందన్నారు.ముఖ్యమైన జంక్షన్ల వద్ద భారీ ఫ్లెక్సీ లను ఉంచడంతో ఇబ్బందికరంగా ఉందని,ఫ్లెక్సీలతో పాటు ప్లాస్టిక్ నివారణకు కౌన్సిల్లో తీర్మానం చేసి అమలు చేయాల్సిందిగా సూచించారు.మున్సిపాలిటీలో ప్రతి ఉద్యోగి,ఇతర కార్మికులు బయోమెట్రిక్ విధానంలో హాజరు వేయాలని,280 మంది కార్మికులు ఉండడంతో మునిసిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.తడి,పొడి చెత్తను వేరు చేయడం,తాగునీటి వృధాను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు.టౌన్ ప్లానింగ్,పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ తదితర విభాగాల







అధికారులు సమన్వయంతో పని చేస్తూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.గద్వాల మునిసిపాలిటీ దుకాణాల ఆదాయం కూడా పెరిగేందుకు నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించాలని,జనరల్ ఫండ్ సద్వినియోగం చేసుకునేలా ముందుకెళ్లాలన్నారు.మునిసిపాలిటీ అవుట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు,విద్యుత్ బిల్లుల చెల్లింపు,శానిటేషన్,తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,కౌన్సిల్ సభ్యులు పార్టీలకతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా సహకరించాలన్నారు.గత కౌన్సిల్ సమయంలో గద్వాల పట్టణ అభివృద్ధికి రూ.18 కోట్ల నిధులను ఖర్చు పెట్టడం జరిగిందని,భవిష్యత్తులోనూ గద్వాల మునిసిపాలిటీకి ఎక్కువ నిధులు వచ్చేలా తన వంతుగా కృషి చేస్తానన్నారు. అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా పేర్కొంటూ పట్టణ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కౌన్సిలర్లు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కౌన్సిలర్లు నిరంతరం వార్డుల్లో తిరుగుతుంటారు కాబట్టి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతుగా బాధ్యత తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో సిసి రహదారులు,మురుగు కాలువలు,వీధిదీపాలు,తాగునీరు వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించడమే ధ్యేయంగా తన వంతుగా సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు.మునిసిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు నిబద్ధతతో,పారదర్శకంగా పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అంతకుముందు గద్వాల మున్సిపాలిటీ బడ్జెట్ ప్రతులను జూనియర్ అకౌంట్స్ అధికారి రాజు చదివి వినిపించారు.2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వాల మున్సిపాలిటీకి ఆస్తి,నీటి పన్నులు,ట్రేడ్ లైసెన్స్,మున్సిపల్ దుకాణాల అద్దెలు,వివిధ నిధులు,తదితర రూపాల్లో మొత్తం రూ.24.84 కోట్ల అంచనా ఆదాయాన్ని పేర్కొన్నారు.అలాగే విద్యుత్ బిల్లుల చెల్లింపు, ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు,ఇంజనీరింగ్ విభాగం ఖర్చులు,సాధారణ పరిపాలన వ్యయం,తదితర మొత్తం అంచనా ఖర్చు రూ.27.56 కోట్లుగా ప్రస్తావించారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు కలెక్టర్ ను సన్మానించారు.అలాగే పదవీ విరమణ పొందుతున్న మున్సిపాలిటీ కార్మికుడు వెంకటరాజును కలెక్టర్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు సన్మానించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,మున్సిపాలిటీ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి,వైస్ చైర్మన్ శంకర్,గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,ఇతర అధికారులు,కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ వాల్ పోస్టర్ విడుదల చేసిన డాక్టర్ మణికంఠ గౌడ్

-నేటి యువతరాన్ని రాజకీయ భవిష్యత్తు కల్పించడమే జనసేన పార్టీ లక్ష్యం

-జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 31 (ప్రజా జ్యోతి): ప్రస్తుత పార్టీలు, నాయకులు తమ బలాన్ని పలుకుబడిని చూయించుకునేందుకు యువకులను రాజకీయంగా వాడుకుంటూ వారికి రాజకీయ భవిష్యత్తు కల్పించకుండా అణిచివేస్తున్నారని, ఒక్క జనసేన పార్టీ మాత్రం నేటి యువతరానికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ ప్రజా సమస్యలపై ప్రశ్నించే ఒక నాయకుడిని తయారు చేస్తూ రాజకీయ భవిష్యత్తు కల్పిస్తుందని జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ జనసేనపార్టీ రాష్ట్రయువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు, మఖ్తల్ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ నాయకుల కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీ లోకి చేరికకు సంబంధించిన జనసేన పార్టీ గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడుదల చేసినటువంటి వాల్ పోస్టర్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏంటంటే జనసేన పార్టీ అధినేత,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయం, ఆలోచన ఒక్కటే ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు నేటి యువత రాజకీయాల్లోకి రావాలని, ఎలాంటి లావాపేక్ష లేకుండా సమాజం కోసం సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో యువకులకు రాజకీయ భవిష్యత్తు కల్పించేందుకు ఆయన ఎంతో కష్టపడుతు



న్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న ఆలోచనతో ముందుకు వెళ్తున్న ఆయన అడుగు జాడల్లో నడవాలని జనసేన పార్టీ బలోపేతం దిశ గా గ్లాస్ గుర్తు మరియు పార్టీ సిద్ధాంతాలను ఇక్కడ స్థానికంగా ఉండే జనసేన పార్టీ ప్రతినిధిని కూడా గ్రామ గ్రామన అందరికీ తెలియజేసే విధంగా రానున్న స్థానిక ఎన్నికలు కావొచ్చు సార్వత్రిక ఎన్నికలు కావొచ్చు జనసేన పార్టీ బలోపేతం అయ్యి జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా తీసుకెళ్ళి సమాజానికి సేవ చేయడమే గ్లాస్ గుర్తు మరియు మా అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామంలోకి తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో నేటి యువతరాన్ని జనసేన పార్టీ పిలుస్తోంది అన్న వాల్ పోస్టర్ లను విడుదల చేసుకోవడం జరిగిందన్నారు. కావున ఇప్పటికైనా నేటి యువతరం మేలుకొని రాజకీయంగా ఎదగకుండా అణచివేస్తున్న పార్టీలను పక్కనపెట్టి ప్రజా సేవతోపాటు రాజకీయ భవిష్యత్తు కల్పిస్తున్న జనసేన పార్టీలో చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి హన్మంతు,రామన్ గౌడ్,గౌడి బాలు రెడ్డి, భీంషేన్,ఉమేష్,గౌడి రవీంద్ర రెడ్డి,కావాలి ప్రవీణ్ పీకే,దండు గోపాల్,తిమ్మప్ప,విజయ్ కుమార్,టీ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేర నియంత్రణపై కఠిన చర్యలు-పండుగల నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు:ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల మార్చి 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సర్కిళ్లు,పోలీస్





స్టేషన్లలో పెండింగ్ కేసులు,దర్యాప్తు నాణ్యత,నేరాల నియంత్రణ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని,బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం సహించబోదని,నిర్లక్ష్యం చేస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాలు,ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని,అన్ని పోలీస్ స్టేషన్లలో హిస్టరీ షీట్లను అప్డేట్ చేయాలని ఆదేశించారు.నైట్ బీట్,పెట్రోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రతి స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని సూచించారు.దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికత వినియోగించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి దొంగిలించిన ఆస్తిని బాధితులకు అందించాలన్నారు.విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని,ఎస్హెచ్ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించాలని సూచించారు.ముందస్తు సమాచార సేకరణపై దృష్టి పెట్టాలని తెలిపారు.సైబర్ నేరాల నివారణకు తరచూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని,చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.అలాగే సిబ్బంది సమస్యలను సకాలంలో పరిష్కరించేలా ఎస్సైలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించారు. రాబోయే హనుమాన్ జయంతి,గుడ్ ఫ్రైడే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి,ముఖ్య





ప్రదేశాలు,దేవాలయాలు,ప్రార్థనా మందిరాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అన్ని విభాగాల మధ్య సమన్వయం కలిగి పండుగలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్, గద్వాల,అలంపూర్,శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా పోలీస్ అధికారులు,ఎస్సైలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆర్టీసీకి పునర్జీవం

- మహిళా భాగస్వామ్యంతో ఆర్టీసీకి కొత్త ఊపిరి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 31 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా ఆర్టీసీకి పునర్జీవం లభించిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన అన్నారు. 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వనపర్తి బస్టాండ్‌లో నిర్వహించిన "లాభాల బాటలో ఆర్టీసీ" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత రెండు సంవత్సరాల్లో ఆర్టీసీ బస్సుల్లో 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఆర్టీసీకి సుమారు రూ.10 వేల కోట్ల ఆదాయం లభించిందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా మారిందని, కుటుంబ ఆర్థిక పరిస్థితికి మహిళలు చేయూతనిస్తున్నారని ఆయన తెలిపారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో అద్దె బస్సులు నడపడం ద్వారా నెలకు సుమారు రూ.70 వేల ఆదాయం వస్తోందని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ దుస్థితికి చేరుకుందని, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సంస్థను లాభాల బాటలో నడిపిస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసిన బస్సులు గ్రామీణ రవాణా సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వనపర్తిలో రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో మారుతి సుడిపో సమీపంలోని వ్యాపారులను వెనక్కి జరిపే చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పట్టణ శివారులో 20 ఎకరాల్లో కొత్త ఆర్టీసీ డిపో నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. వనపర్తి బస్టాండ్‌లో రూ.200 కోట్లతో సీసీ బెడ్ నిర్మాణం, అలాగే పెబ్బేరు బస్టాండ్‌లో రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆదర్శంగా నిలుస్తోందని, ఇందులో వనపర్తిని ముందంజలో నిలిపేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, డీఆర్డీవో ఉమాదేవి, జిల్లా



మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, ఆర్టీసీ డీఎం దేవేందర్ గౌడ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-మహాలక్ష్మి పథకంపై వాట్సప్ ప్రచారాలు మానుకోండి

-తాటాకు చప్పుడ్లకు ఎవరు భయపడొద్దు: మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 31 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు గంటల్లోనే ప్రారంభించిన మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతోందని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసుకొని విజయవంతంగా కొనసాగుతున్నందున మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ బస్టాండ్ లో ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర మహిళామణులకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుటకు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అడిషనల్ కలెక్టర్ శ్రీను,రెవెన్యూ కలెక్టర్ ఫణిందర్ రెడ్డి, తాసిల్దార్ సతీష్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ మానస హాజరైయ్యారు. కొన్ని కోట్లతో కూడుకున్న పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తూ విజయవంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మి పథకాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా ఆర్టీసీ అధికారులు చొరవ చూపడంలేదని మహాలక్ష్మి పథకం ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు ఆదాయం ఆదా చేకూరుతుంటే అట్టి విషయాన్ని ప్రజలకు తెలిసే విధంగా బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేయకపోగా ప్రస్తుతం ఏర్పాటు చేసిన వేదికను చూస్తేనే మహాలక్ష్మి పథకం పై ఆర్టీసీ అధికారులకు ఉన్న





నిర్లక్ష్యం బయటపడుదని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మహిళలు తలెత్తుకొని తిరగడానికి గాను ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టి వారు ప్రయాణించిన దూరానికి ప్రభుత్వమే ఆర్టీసీకి డబ్బులు చెల్లిస్తున్న విషయాన్ని ఆర్టిసి అధికారులు ఎందుకు ప్రచారం చేయడం లేదని ఆయన డిపో మేనేజర్ ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియమ్మ పుట్టినరోజు దినాన ప్రారంభించినటువంటి మహాలక్ష్మి పథకం రాష్ట్ర వ్యాప్తంగా నేటికీ మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు బస్సులో ప్రయాణించి రాష్ట్ర ప్రజలకు పదివేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసిందని దాంతోపాటు పదివేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్టీసీకి అందించిదని నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ప్రయాణిస్తున్న మహిళల నుండి రోజు 12 లక్షల ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకుంటుందని ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని విజయవంతంగా అమలు చేస్తు ఆర్టీసీకి లాభాలు సమకూరుస్తూన్నా ప్రచారంలో వెనుకబడి ఉందని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్లనే ఆర్థిక వ్యవహారాలన్నీ వారి చేతుల నుండి ఖర్చు చేయడంతోనే ఆ కుటుంబం బాగుపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత చేస్తున్న కొందరు మాత్రం వాట్సాప్ లో తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చేస్తున్న తాటాకు చప్పుడ్లకు మహిళా మణులు ఎవరు కూడా భయపడద్దని మంత్రి వాకిడి శ్రీహరి తెలిపారు. మారుమూల గ్రామాల నుండి పట్టణాలకు చదువుకోడానికి ఉద్యోగరీత్యా వచ్చే విద్యార్థులకు ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా బస్సులు తిప్పాలని రాత్రి సమయంలో తను దిగాల్సిన పల్లె స్టేజిల దగ్గర ఎక్స్ప్రెస్ బస్సులను ఆపి ప్రయాణికులకు ప్రజలకు సౌకర్యం కల్పించాలని,ఆర్టీసీ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడమే తమ విధి అన్న లక్ష్యాన్ని ఆర్టీసీ అధికారులు గౌరవించి అమలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం పలువురు మహిళా మణులను మంత్రి వాకిటి శ్రీహరి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం ఆర్టిసి అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన మున్సిపల్ సిబ్బంది



**పరకాల, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ కార్యాలయంలో గత 45 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికురాలుగా పనిచేసి మంగళ వారం రోజు ఉద్యోగ పదవి విరమణ పొందిన సందర్భమున బొచ్చు రాజమ్మను సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్,13 వ వార్డు కౌన్సిలర్ బొచ్చు మాధవిలత జాన్సన్, మున్సిపల్ సిబ్బంది, లక్ష్మీ సీడ్స్ అధినేత నడిపెల్లి రవిందర్ రావు,బొచ్చు సారయ్య (డ్రైవర్),బొచ్చు జితేందర్,బొచ్చు మహేందర్,దంచనాల రాజు (రిపోర్టర్), కుటుంబ సభ్యులు కోడెపాక ప్రభాకర్ అరుణ,పోలెపాక అరుంద,బొచ్చు అశోక్,బొచ్చు సునీల్,వేముల సరోజన,అల్లూరి ప్రకాశ్ కోడెపాక బాబు,శ్రీకాంత్.మహేశ్, మరియు మున్సిపల్ కార్మికులు కాలనీ వాసులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీ సిబ్బందికి ఊరట.. మూడు నెలల వేతనాలు విడుదల

**- సర్పంచ్ తౌర్రి పద్మ కుమార్ యాదవ్**



**పర్వతగిరి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామ పంచాయతీ సిబ్బందికి మూడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలను సర్పంచ్ తౌర్రి పద్మ కుమార్ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకుని వేతనాలను అందజేయడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ, సిబ్బంది సంక్షేమం తనకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి పనులు సక్రమంగా కొనసాగాలంటే సిబ్బంది సంతోషంగా పనిచేయడం అవసరమని తెలిపారు. మూడు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, వేతనాలు అందడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడానికే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు

**- 48 మంది లబ్ధిదారులకు 48 లక్షల 5వేల 5 వందల అరవై ఎనిమిది రూపాయల చెక్కులు పంపిణీ**

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**రాయపర్తి మార్చి 31 ప్రజాజ్యోతి :** ఆడపిల్లల వివాహ సమయములో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలోఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.48,05,568 విలువైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాల లబ్ధి అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వారు పేర్కొన్నారు..పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని, సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెరగడంలో కూడా ఈ పథకాలు సహాయపడుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకతను పాటిస్తూ, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పాలకుర్తి దేవాలయం చైర్మన్, సర్పంచ్లు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు దానికి తాసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, ఎంపీడీవో కిషను, ఈఓపిఆర్డి ప్రకాష్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు

- జీవితాలను నాశనం చేసుకోకండి
- ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు హెచ్చరిక




**ధర్మసాగర్, మార్చి 31, (ప్రజా జ్యోతి):** క్రికెట్ మ్యాచ్‌ల సందర్భంగా పెరుగుతున్న అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలపై ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఐపీఎల్, అంతర్జాతీయ మ్యాచ్‌ల సమయంలో యువత ఎక్కువగా బెట్టింగ్‌కు ఆకర్షితులవుతున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ప్రజలు, ముఖ్యంగా యువత, ఈ అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. సీఐ మాట్లాడుతూ, క్రికెట్ బెట్టింగ్ అనేది చట్ట విరుద్ధమైన చర్య మాత్రమే కాకుండా, వ్యక్తిగతంగా మరియు కుటుంబ పరంగా తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందని చెప్పారు. చాలామంది యువకులు తక్షణ డబ్బు ఆశతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టి భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొందరు అప్పులపాలై మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం పోలీసులు బెట్టింగ్ వ్యవహారాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సోషల్ మీడియా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అక్రమంగా బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా మోసపోవడం కూడా ఎక్కువగా జరుగుతోందని సీఐ తెలిపారు. ఈ యాప్‌లు మొదట లాభాలు చూపించి తర్వాత భారీ నష్టాలకు గురిచేస్తాయని, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ప్రజలకు సీఐ సూచనలు :**

- క్రికెట్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలి
- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ఉపయోగించకూడదు
- అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి
- యువత తప్పుడు మార్గాల్లో కాకుండా విద్య, ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలి. – కుటుంబ సభ్యులు కూడా యువతపై పర్యవేక్షణ పెంచాలి.

సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ శ్రీధర్ రావు కోరారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, సురక్షితమైన మరియు బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు.

## మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ







- పరకాల బస్ డిపో నుండి 2.10 కోట్ల మహిళలు ప్రయాణం
- మహిళలకు 84 కోట్ల 61 లక్షలు ఆదా

**పరకాల, మార్చి 31, (ప్రజా జ్యోతి) :**
మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా 10వేల కోట్లు ఆదా అయిన సందర్భంగా పరకాల బస్టాండ్ ఆవరణ యందు నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర సామాజిక, ఆర్థిక ముఖచిత్రంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యక్తం అన్నారు. మంగళవారం రోజు పరకాల బస్టాండ్ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా 10వేల కోట్లు ఆదా అయిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం ను 09 డిసెంబర్ 2023 న ప్రారంభించామని, 29 మార్చ్ 2026 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 290.27 కోట్ల మహిళలు ప్రయాణించారని రూ 10012.15 కోట్ల ఆదా చేసుకున్నారని తెలిపారు. అలాగే పరకాల బస్ డిపో నుండి 2.10 కోట్ల మహిళలు ప్రయాణం చేశారని 84 కోట్ల.61 లక్షలు ఆదా చేసుకున్నారని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మారారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రతి కుటుంబానికి కొంత ఆర్థికపరమైన వెలుసులుబాటు కలుగుతుందని అన్నారు. పరకాల డిపోకు 2023 డిసెంబర్ నాటికి 41 నూతన బస్సులు మంజూరైనాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదర్శంగా పక్క రాష్ట్రాలు కూడా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. త్వరలోనే పరకాల డిపోకు ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్నాయని, చార్జింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఆర్టీసీ ప్రయాణికులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.

## సర్పంచ్ పేరు లేకుండా సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

**మూడెత్తుల తండాలో వివాదం..!**





**పర్వతగిరి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలోని మూడెత్తుల తండా గ్రామ పంచాయతీకి ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు మంజూరు కావడంతో గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో సర్పంచ్ మూడు లకుపతి, సీసీ రోడ్డు పనులను ఉప సర్పంచ్‌కు అధికారికంగా అప్పగించారు. అయితే, సర్పంచ్ పేరు ఎక్కడా ప్రస్తావించకుండా కొందరు వ్యక్తులు స్వయంగా సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఆ పనులకు సంబంధించిన ఫోటోలు, వివరాలను సోషల్ మీడియాలో పోస్టులు చేయడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై సర్పంచ్ మూడు లకుపతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను అనధికారికంగా చేపట్టి, తన పేరు ప్రస్తావించకుండా ప్రచారం చేసుకోవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు గ్రామ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని, సంబంధితులపై తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హెచ్చరించారు. గ్రామంలో పారదర్శకతతో పనులు కొనసాగించాలని, అధికారికంగా బాధ్యతలు పొందినవారే పనులను నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.

## వెంకటేశ్వర పెల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనము ప్రారంభం







- నూతన గ్రామపంచాయతీ భవనాలలో ప్రజలకు సమర్ధవంతమైన పాలన అందించాలని లక్ష్యం
- గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీలు కేంద్రాలుగా మారాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి మార్చి 31 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలం రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ సంకినేని సారయ్య తో కలిసి ప్రారంభించిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి.గ్రామ ప్రజల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ భవనం ద్వారా గ్రామ పాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని వారు తెలిపారు. అనంతరం పానిస్ తండాలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణం కోసం భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పంచాయతీ భవనం ఒక కేంద్రంగా మారి, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందేలా చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక సంస్థలు బలోపేతం కావడం ఎంతో అవసరమని, ఇందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు స్పష్టం చేశారు. అలాగే గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు.

## డా. కాళీ ప్రసాద్ రావుకు ఘన సన్మానం



**పరకాల, మార్చి 31, (ప్రజా జ్యోతి):** పరకాల బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావును బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడై పార్టీలో చేరిన డా.కాళీ ప్రసాద్ రావు 2023 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు 40 వేల ఓట్లు సాధించారని తెలిపారు. ప్రజా సేవలో ఆయన చురుకైన పాత్రను గుర్తించి పార్టీ ఈ పదవి అప్పగించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంతిలాల్, కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, మిడిదొడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా డా.కాళీ ప్రసాద్

**- బిజెపి పార్టీ నేతలకు కృతజ్ఞతలు**



**పరకాల, మార్చి 31, (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎంపికైన డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పార్టీ రాష్ట్ర నాయకత్వా నికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రామ చంద్రరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గౌతమ్ రావు, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. ఈ పదవి కేవలం అలంకారం కాదని, భరతమాత సేవలో తనపై ఉన్న బాధ్యతగా భావిస్తున్నా న్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం గా, కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గంలో పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనను ప్రోత్సహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## ఏనుగల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం





**పర్వతగిరి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామం మొదటి వార్డ్‌లో సీసీ రోడ్ నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ తౌర్రి పద్మకుమార్ యాదవ్, వార్డ్ మెంబర్ మాసాని త్రివేణి భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి మౌలిక వసతుల కల్పన ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ముద్రబోయిన హరీష్, అక్కల శ్రీదేవి అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు తౌర్రి కుమార్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి మధుకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రయోజనం మహాలక్ష్మి పథకం




- **జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు 10,000 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి పదివేల కోట్ల రూపాయల మేర ఆదా చేరుకోవడం పై హనుమకొండ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళ ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు, బహుమతులతో సత్కరించారు. వారిలో మల్లికుదుర్ల నుండి హనుమకొండకు ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థిని బి కావ్య, స్వీపర్‌గా పనిచేస్తూ ప్రయాణించే పి భాగ్య, వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే ఎస్ హైమావతి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు రంజనా, ఖమ్మం నుండి వైద్య సేవల కోసం నిత్యం ప్రయాణించే జి రుక్మిణిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ పుష్పాల అర్పిత, సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.





## ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**తుంగతుర్తి మార్చి 31,(ప్రజా జ్యోతి):** ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్షురాలు మేకల జయమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నీ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశ వర్కర్లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ మా సమస్యలపై దృష్టి సారించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సంబంధిత అధికారులు మా సమస్యలపై దృష్టి సారించి ఆశ వర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటికలో కంప చెట్లను తొలగించాలి

– మున్సిపాలిటీ ప్రహరీ గోడను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

– బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ నాజీమ్



**భువనగిరి,మార్చ్ 31(ప్రజాజ్యోతి)** భువనగిరి, పట్టణం లోని, 27,వ వార్డు జలీల్ పుర లొ ఉన్న ముస్లిం స్మశాన వాటికలొ కంప చెట్లను తొలగించి,ప్రహరీ గోడను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ మేనేజర్ వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండీ నాజీమ్,ఈ సందర్బంగా వారు మాట్లాడుతు స్మశాన వాటికలో పిచ్చి చెట్లు మరియు కంప చెట్లు పెద్ద గా ఉండడం,ఎవరైనా వలన చనిపోతే దహన సంస్కా రాలు చేయడానికి చాలా ఇబ్బందులు ఎదురుకుం టున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు సం,క్రితం స్మశాన,వాటికను శుభ్రం మున్సిపాలిటీ వారు చెట్లను తొలగించి,పారిశుధ్య పనులు నిర్వహించే వారని అన్నారు. ఆ తరువాత,మొన్న జరిగిన రంజాన్ పండుగలో కూడ శుభ్రం చేయలేదని కనీసం, పట్టించుకోవడం లేదని తెలిపారు.ఇప్పుడు బక్రీద్ పండుగ వస్తుందని వస్తుందని గుర్తు చేసారు. ఇప్పటి నుండి చెట్లను తొలగిస్తే అప్పటివరకు పూర్తి అవుతుందని తెలిపారు.అదే విధంగా, మున్సిపా లిటీ నిధులతో కట్టిన,ప్రహరీ గోడను సైతం కొంతమంది కూల్చి వేశారని తెలిపారు.కావున స్మశాన వాటికలొ చెట్లను తొలగించి ప్రహరీ గోడను కూల్చిన వారిపై చర్యలు తీసుకో వాలనిడిమాండ్ చేసారు.ఈ కార్యక్ర మం లొ ఎండీ సోహెల్ తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మోత్కూర్‌లో రైస్ మిల్లుల కాలుష్యం ప్రజల ఆందోళన



**మోత్కూరు మార్చి 31 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రైస్ మిల్లుల వల్ల కలుగుతున్న కాలుష్యం స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. పట్టణంలోని జనావాసాల మధ్యలో పనిచేస్తున్న పరమేశ్వర, ధనలక్ష్మి, రామకృష్ణ, శ్రీనివాస, గణేష్ రైస్ మిల్లుల నుంచి విపరీతంగా దుమ్ము, దుర్వాసన, కలుషిత నీరు వెలువడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కాలుష్యం కారణంగా ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నివాస ప్రాంతాల మధ్య మిల్లులు ఉండటమే సమస్యకు ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిల్లులను పట్టణానికి దూరంగా తరలించాలని డిమాండ్ చేస్తూ డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు గుమ్మిడేల్లి పరశురాములు మోత్కూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. స్థానిక సమస్యపై మున్సిపల్ అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి. అని అన్నారు.

## బుల్లితెర స్టార్ పట్టస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు



**మోత్కూరు మార్చి 31 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్‌లో బుల్లితెర స్టార్ పట్టస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రవీణ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రవీణ్ భవిష్యత్తులో ఇండస్ట్రీలో పెద్ద స్టార్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ హామీలపై ఆశా వర్కర్ల ఆగ్రహం



**మునగాల మార్చి 31 ప్రజా జ్యోతి** మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో ఆశా వర్కర్లు భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా పలువురు ఆశా వర్కర్లు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన రూ.18,000 ఫిక్స్ వేతనం ఇప్పటివరకు ఎందుకు అమలు కాలేదని నేరుగా ప్రశ్నించారు. "ఓటు కోసం ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత గాలిలో కలిసిపోవడం ఎందుకు?" అంటూ వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం కేవలం ఆదేశాలు జారీ చేశామని చెప్పడం సరిపోదని, వెంటనే వేతనాలు తమ ఖాతాల్లో జమ కావాలని గట్టిగా డిమాండ్ చేశారు. నెలల తరబడి కష్టపడి పనిచేస్తున్నప్పటికీ సరైన పారితోషికం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, ఉద్యోగ భద్రత లేకుండా, కనీస గౌరవం లేకుండా పని చేయాల్సి వస్తోందని వాపోయారు. హెల్త్ ఇన్సూరెన్స్, ప్రసూతి సెలవులు వంటి ప్రాథమిక హక్కులు కూడా కల్పించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు."మా సహనాన్ని పరీక్షించొద్దు... మా పోరాటం ఆగదు!" అంటూ ప్రభుత్వానికి గట్టిగా సందేశం పంపారు. ఈ నిరసన కార్యక్రమం ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు జి. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. భారీ సంఖ్యలో ఆశా వర్కర్లు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎం. సుధారాణి, మయూరి, అరుణ, జ్యోతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్‌లో ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

– యాక్షన్ 99 ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమం







**నాగార్జునసాగర్,మార్చి 31 ప్రజా జ్యోతి** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్‌లో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు.ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డిఐజి మాధవరావుల ఆదేశాల మేరకు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు,ప్రతాప్ నాయుడు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మానస స్వర్ణ,సుమన్ అసిస్టెంట్ కమాండెంట్ డివి భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొని పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. పైలాన్ పిల్లర్ నుండి లెఫ్ట్ ఎర్త్ డ్యాం చివరి వరకు రహదారికి ఇరుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని సిబ్బంది శుభ్రం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యాక్షన్ 99 ప్లాన్‌లో భాగంగా ప్రతి మంగళవారం ఒక సామాజిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.గతంలో రక్తదాన శిబిరాలు, అనాథలకు, పేదలకు దుస్తులు, ఆహార పదార్థాల పంపిణీ వంటి సేవలు అందించామని, ఎస్పీఎఫ్ విభాగాన్ని ఉన్నత స్థాయిలో నిలిపేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ జెన్కో ఎస్పీఎఫ్ విభాగం,సాగర్ ప్రాజెక్ట్ భద్రతా విభాగం,ఎన్ఎస్‌పీ సిబ్బంది, మిర్యాలగూడకు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ విభాగం ప్రతినిధులు మరియు నందికొండ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజానికి దిక్సూచి కావాలి

– మత్తు పదార్థాలతో సర్వస్వం నాశనం

– ట్రాఫిక్ నిబంధనలే ప్రాణ రక్ష

– నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య విద్యార్థులకు పిలుపు

– పాలిటెక్నిక్ కళాశాలలో మత్తు పదార్థాలపై చైతన్య సదస్సు



**నాగార్జునసాగర్ మార్చి 31 ప్రజా జ్యోతి** నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య అన్నారు,మంగళవారం పైలాన్ కాలనీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు యువతకు డ్రగ్స్ నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపల్ ఐలయ్య నిర్వహించారు,ఈ కార్యక్రమానికి నాగార్జున సాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ఎస్ఐ ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం మాట్లాడుతూ,విద్యార్థులు చదువుపై ఏకాగ్రత వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాల వైపు వెళ్లకూడదని హెచ్చరించారు.ఒకసారి మత్తుకు అలవాటు పడితే శారీరకంగా,మానసికంగా కృంగిపోవడమే కాకుండా కుటుంబ గౌరవం కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు.డ్రగ్స్ విక్రయించినా లేదా వినియోగించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు నేర చరిత్ర నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని స్పష్టం చేశారు,అలాగే రవాణా నిబంధనల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అతివేగం ప్రమాదకరమని తెలిపారు.మైనర్లు వాహనాలు నడపరాదు,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు, విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలి.చెడు అలవాట్లకు దూరంగా ఉండి,బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనారు.ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనేపోలీసులకు సమాచారం అందించాలి అని ఎస్ఐ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దాసి సుదర్శన్ స్మారక సదస్సు

– నేడు విశిష్ట కళాకారుడి ద్వితీయ వర్ధంతి – రాష్ట్రస్థాయి ప్రముఖ రచయితలు,కవులు కలయిక

– దాసి అభిమానులు పాల్గొనాలి ఆహ్వాన కమిటీ సభ్యులు



**నాగార్జునసాగర్ మార్చి 31 ప్రజాజ్యోతి** నాగార్జునసాగర్ గడ్డపై మూడు దశాబ్దాలకు పైగా సాహిత్య,కళా రంగాల్లో చెరగని ముద్ర వేసిన ప్రముఖ చిత్రకారుడు,జాతీయ అవార్డు గ్రహీత పిట్టంపల్లి దాసి సుదర్శన్ స్మృత్యర్థం (ఏప్రిల్ 1న) భారీ స్మారక సదస్సు నిర్వహించనున్నారు.ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటని పేర్కొంటూ,దాసి సుదర్శన్ స్మారక కళా కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ స్మారక సదస్సులో భాగంగా ఉదయం భారతీయ సంస్కృతి – మానవీయ విలువలు అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఉంటుంది.మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు బి.సాంబశివరావు ప్రధాన ప్రసంగం చేయనున్నారు.వేనేపల్లి పాండురంగారావు, ప్రముఖ కార్టూనిస్టు నర్సిం,కిరణ్మయిలు ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్నారు.మధ్యాహ్నం జరిగే సదస్సులో సమాజ వికాసంలో పుస్తకాల పాత్ర అనే అంశంపై విస్తృత చర్చ జరగనుంది.తెలంగాణ మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో ప్రముఖ కవి యాకూబ్,రచయితలు గంగాదేవి యాదయ్య,బండారు విజయ డాక్టర్ కృష్ణ కౌండిన్య,పగడాల నాగేందర్,మునస వెంకట్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకుంటారు.ఆ తరువాత సాయంత్రం 5 గంటలకు ఒక విశిష్ట ఘట్టం ఆవిష్కృతం కానుంది.సుమారు 300 మందికి పైగా కవులు రచించిన యుద్ధం –శాంతి అనే భారీ కవితా సంకలనాన్ని డాక్టర్ జల్ది విద్యాధర్ ఆవిష్కరించనున్నారు.ఈ పుస్తకాన్ని సరికొండ నరసింహారాజు సభకు పరిచయం చేస్తారు.దాసి సుదర్శన్ కేవలం చిత్రకారుడు మాత్రమే కాదు,ఒక గొప్ప ఉపాధ్యాయుడిగా సమాజ హితాన్ని కోరే కళాకారుడిగా ఎందరికో స్ఫూర్తినిచ్చారు. ఆయన స్మారక సదస్సుకు సాహితీ మిత్రులు కవులు రచయితలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆహ్వాన కమిటీ (మోహన్ రాజు, మున్నాభాయ్,సమతా ప్రసాద్, లోకేశ్వర్,బాలేశ్వర్,హరి తెలిపారు.

## పెన్షనర్స్ భవన్‌లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

– వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

– రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావేళ్ళ సీతారామయ్య



**కోదాడ టౌన్, మార్చి31 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో మార్చి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను మంగళవారం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య జన్మదినం జరుపుకునే పెన్షనర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనందంగా సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని వృద్ధాప్యంలో సమస్యలకు దూరంగా ఉంటూ సంతోషంగా గడపాలన్నారు. కొత్తగా రిటైర్ అయిన ఉద్యోగస్తులు తమ సంఘంలో చేరి సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, విద్యాసాగర్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ వరకాల జానయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి హాజీ నాయక్, పొట్ట జగన్మోహన్ రావు, భూపాల్ రెడ్డి, ఎస్ దాని,బాలేమియా, బిక్షం, నీరజ,భ్రమరాంబ, తిరుపతమ్మ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం ప్రారంభం



**మోత్కూరు మార్చి 31 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ అరేగూడెంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. మదర్ ఎడ్యుకేషన్ ఉ రూరల్ డెవలప్మెంట్ సోసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, టైలరింగ్ వంటి నైపుణ్యాలు వారికి ఆర్థికంగా బలపడటానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, స్థానిక మహిళలు మరియు ఇతరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ కార్యక్రమంపై ఆసక్తి వ్యక్తం చేశారు.

## శబ్ద కాలుష్యానికి కారణమైన మైనర్లపై పోలీసుల చర్యలు




సైలెన్సర్ మార్పులతో హల్‌చల్
– ఐదుగురు మైనర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు
– మైనర్ల దూకుడుకు పోలీసుల కట్టడి
– మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు
– నల్గొండ రూరల్ ఎస్సై సైదాబాబు

**నల్గొండ రూరల్ మార్చి 31 (ప్రజా జ్యోతి)** శబ్ద కాలుష్యానికి కారణమైన మైనర్లపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నలగొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చర్లపల్లి కి సంబంధించిన ఐదుగురు మైనర్ బాలురు పై మరియు బండి ఓనర్లపై కేసులు నమోదు చేసి బండ్లని సీజ్ చేసినట్లు రూరల్ ఎస్సై సైద బాబు తెలిపారు. శబ్ద కాలు ష్యానికి కారణ మవు తున్న సైలెన్సర్‌లను మార్పులు చేసి అధిక శబ్దం చేసే విధంగా వాహనాలను నడుపుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఐదుగురు మైనర్ బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై సైదాబాద్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, శబ్ద కాలుష్యాన్ని పెంచడం వంటి చర్యలు సహించబోవని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. బాలురకు కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు.అలాగే, వారు ఉపయోగించిన వాహనాలను పోలీసులు సీజ్ చేసి, తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించారు. ప్రజలు కూడా ఇలాంటి ఘటనలు గమనించినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## కేజీవీబీలో సహాయ వంట మనిషి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**తుంగతుర్తి, మార్చి 31,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సహాయవంట మనిషి పోస్టుకు అర్హత ఉన్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ బోయిని లింగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుకు పదవ తరగతి ఉత్తీర్ణత పొంది వంట పనిలో అనుభవం ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 5 (ఆదివారం) సాయంత్రంలోగా కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రత్యేక అధికారికి దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

## సిపి ఆదేశాల మేరకు సూచిక బోర్డు ఏర్పాటు







**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మార్చ్. 31** ఇందల్వాయి మండల కేంద్ర పరిధిలోని 44వ జాతీయ రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టారు ఈ మేరకు మండల ఎస్సై సందీప్ తెలిపారు. జాతీయ రహదారిపై ఇరువైపులా ఉన్న చంద్రాయనపల్లి గన్నారం తదితర గ్రామాల సమీపంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు పలు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రత్యేకంగా మూలమలుపులు ఉన్న ప్రాంతాల్లో ఈ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనదారుల జాగ్రత్తగా ప్రయాణించవలసిందిగా సూచించారు అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ సందీప్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు పోలీస్ తీసుకున్న ఈ చర్యలను స్థానిక ప్రజలు అభినందించారు.

### సిరికొండలో ప్రజాపాలన
## ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం



**నిజామాబాద్ రూరల్: మార్చి, 31 (ప్రజా జ్యోతి)** సిరికొండ ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ నాగోరవ్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. రాబోయే ఏప్రిల్ 2న నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, కళ్యాణ లక్ష్మి, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. గ్రామసభల్లో అర్హుల గుర్తింపు, దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కారం వంటి అంశాలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు, ఎంపీడీవో కె.ఆర్. మనోహర్ రెడ్డి, ఎంపీఓ తారాచంద్ నాయక్, ఏఈలు శివ, హర్షత్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిరికొండలో అమర వీరులకు ఘన నివాళులు





**నిజామాబాద్ రూరల్: మార్చి, 31 (ప్రజా జ్యోతి)** సిరికొండలో స్వాతంత్ర్య సమరయోధులు షాహిద్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 95వ వర్ధంతి సందర్భంగా క్యాండిల్స్ వెలిగించి అమర వీరులకు స్మరణాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు పి. రామకృష్ణ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో భారతీయులపై జరిగిన దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి విప్లవ యోధులు అపార ధైర్యంతో పోరాటం సాగించారని తెలిపారు. చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను అమలు చేస్తున్న సమయంలో పార్లమెంట్‌లో నిరసన వ్యక్తం చేసి తమ పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం అవసరమని, అమరుల ఆశయాల సాధనకోసం ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండల నాయకుడు ఈ. రమేష్ అధ్యక్షత వహించగా, జిల్లా నాయకులు ఆర్. రమేష్, డివిజన్ నాయకులు దామోదర్, బీ. బాబన్న, సాయరెడ్డి, కిషోర్, అనీష్, ఎస్. కిషోర్, బీ. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### ధర్పల్లిలో ప్రజాపాలన
## ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం




**దర్పల్లి: మార్చి/31 (ప్రజా జ్యోతి)** దర్పల్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ యం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 2 నుండి జరుగనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశం లో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామసభలను సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇందిర మ్మ ఇల్లు, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి, గృహ జ్యోతి, కొత్త రేషన్ వంటి పథకాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. గ్రామసభల్లో అర్హుల గుర్తింపు, దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కారం వంటి అంశాలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శాంత, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీఓ రాజేష్, ఏఓ వెంకటేష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆర్మూర్ మార్చి 31 ప్రజా జ్యోతి** ఆర్మూర్ జిల్లా ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ నల్గవ తరగతి ఉద్యోగుల వెల్ఫేర్ హాస్టల్స్ యూనియన్ యొక్క క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసారు. ప్రతి ప్రభుత్వ హాస్టళ్లలో కార్యాలయాల్లో ఇ క్యాలెండర్ ఇవ్వడం జరిగింది అని నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మాన్సింగ్, తెలిపారు. ఇ క్యాలెండర్ ఆవిష్కరణ లో జిల్లా కార్యదర్శి నారాయణ, షోషల్ వెల్ఫేర్ హాస్టల్ ఆఫీసర్ సౌడా సురేష్, పాల్గొన్నారు.



### పదవీ విరమణ అనంతరం
## కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలి

- పోలీసు వ్యవస్థలో సుదీర్ఘ ప్రస్థానం - ముగ్గురు అధికారుల పదవీ విరమణ వేడుక
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 31. (ప్రజాజ్యోతి)** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు యం. ప్రకాష్ (ఎస్ఐ -- బాన్సువాడ పోలీస్ స్టేషన్), యం.రాజయ్య (ఎస్ఐ- వి ఆర్ కామారెడ్డి), యం. నారాయణ (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ -- కామారెడ్డి) లను వారి కుటుంబ సభ్యులతో సహా ఆహ్వానించి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి మాట్లాడుతూ, సుమారు 40 నుండి 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖకు అంకితభావంతో, క్రమశిక్షణతో సేవలందించినందుకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలంటే ముందస్తు ప్రణాళిక అవసరమని సూచించారు. రోజువారీ వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి, కుటుంబ సభ్యులతో సమయం గడపడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే, రిటైర్మెంట్ అనంతరం వారికి అందవలసిన అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసు శాఖ నుంచి పూర్తి సహకారం అందుతుందని పేర్కొన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వివరాల్లోకి వెళితే, యం. ప్రకాష్ మరియు యం.రాజయ్య 1984 సంవత్సరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌లుగా సేవలను ప్రారంభించి, దాదాపు 42 సంవత్సరాల పాటు శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించి పదవీ విరమణ పొందారు. అలాగే, యం. నారాయణ 1985 సంవత్సరంలో పోలీసు శాఖలో చేరి సుమారు 41 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించి మంగళవారం పదవీ విరమణ పొందారు. చివరిగా, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించి, కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం అధికారులు, సిబ్బంది కరతాళధ్వనులతో అభినందనలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఆర్ఐలు నవీన్ కుమార్, కృష్ణ, సంతోష్ కుమార్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, కుటుంబ సభ్యులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలు పాటిస్తే సురక్షితం




**బీబీపేట్ ప్రజా జ్యోతి మార్చి 31** బీబీపేట మండలంలోని ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్ గ్రామాల్లో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే **Arrive Alive** కార్యక్రమం బీబీపేట ఎస్ ఐ కొండా విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ఓవర్ స్పీడ్ చేయకుండా జాగ్రత్తగా ప్రయాణించాలనీ తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఎస్ ఐ కొండా విజయ్, రెవెన్యూ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం






**ఇందల్వాయి మార్చి, 31 (ప్రజా జ్యోతి)** ఇందల్వాయి ఎమ్మార్వో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ డి ఏ ఓ. వీరస్వామి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. రాబోయే ఏప్రిల్ 2న నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూముఖ్యంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, కళ్యాణ లక్ష్మి, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. గ్రామసభల్లో అర్హుల గుర్తింపు, దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కారం వంటి అంశాలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ జి బాలయ్య ఎంపీడీవో అనంతరావు ఎంపీఓ రాజ్ కాంత్ రావు ఏ ఈ ఓ. శ్రీకాంత్ . ఏపీఓ పోశెట్టి. పంచాయతీ సెక్రటరీలు జిపిఓలు. ఎంఈఓ గాయత్రి ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు భార్గవ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### హనుమాన్ జయంతి ర్యాలీ
## మార్గాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

- ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.
- ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలన - అధికారులకు కీలక ఆదేశాలు
- శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి




**కామారెడ్డి ప్రతినిధి మార్చి 31. (ప్రజాజ్యోతి)** హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న శోభాయాత్ర మార్గం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు. ర్యాలీ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ సాగే రూట్ మ్యాప్‌ను పరిశీలించిన వారు, మార్గంలోని ప్రధాన కూడళ్ల ను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. అనంతరం ర్యాలీ నిర్వహణ ప్రతినిధులతో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వేడుకలను క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ, పట్టణంలోని ముఖ్య మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా భక్తులు, నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్.హెచ్.ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గ్యార లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన
## టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి




**కామారెడ్డి ప్రతినిధి మార్చి 31. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్, మాచారెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యురాలు గ్యార లక్ష్మి మృతి చెందడంతో ఆమె పార్తివ దేహానికి టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్యార లక్ష్మి స్వగ్రామం పోతారం గ్రామంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపీ సంతాపం తెలిపారు. గ్యార లక్ష్మి జడ్పిటిసి సభ్యురాలుగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని కొనియాడారు. ఆయన వెంట డీసీసీ ఉపాధ్యక్షులు నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, పంపరి లక్ష్మణ్, కౌన్సిలర్ తాటి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, జమిల్, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, సాయిబాబా, నాయకులు రాజశేఖర్, అరుణ్, తదితరులు ఉన్నారు.

## కంచర్లలో పౌర హక్కుల దినోత్సవం




**కామారెడ్డి (ఆర్ సి)మార్చ్ 31 బిక్కనూరు (ప్రజాజ్యోతి)** బిక్కనూర్ మండలం కంచర్ల గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఇందులో గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా, అసమానతలు లేకుండా కలిసికట్టుగా ఉండి ప్రతి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిధవర్ బాలయ్య, గ్రామ సర్పంచ్ గొల్ల అరుణ, ఉప సర్పంచ్ రమేష్, హాస్టల్ వార్డెన్ సరిత, హెడ్ కానిస్టేబుల్ పిట్ల రవీందర్, జిపిఓ సాయిబాబా, కార్యదర్శి స్వప్న గ్రామస్తులు పాల్గొన్నారు.

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ

# సభ్యునిగా వర్గంటి రామ్మోహన్ గౌడ్

– మెదక్ జిల్లాలో రాష్ట్ర కార్యవర్గంలో ఒక్కరికే అవకాశం



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 31:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో ముఖ్య ఘట్టంగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా వర్గంటి రామ్మోహన్ గౌడ్ నియామకం పొందారు. మెదక్ జిల్లాలో రాష్ట్ర కార్యవర్గంలో ఒక్కరికే అవకాశం లభించగా, ఆ గౌరవం రామ్మోహన్ గౌడ్ కి దక్కడం విశేషంగా నిలిచింది.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. గ్రాస్‌రూట్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలతో సమన్వయం పెంచుకుంటూ ముందుకు సాగిన ఆయనకు ఈ పదవి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి మరింత శక్తివంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో పార్టీకి కొత్త ఊపు వస్తుందని, మెదక్ జిల్లాలో బిజెపి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యునిగా నియమితులైన వర్గంటి రామ్మోహన్ గౌడ్ ఈ సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు.పార్టీ బలోపేతానికి తన వంతు కృషి ఎప్పుడూ కొనసాగుతుందని, ప్రతి కార్యకర్తను కలుపుకుని ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బిజెపి మరింత బలపడేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చిన ఈ గౌరవాన్ని మరింత బాధ్యతగా భావిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాయకత్వం నమ్మకాన్ని నిలబెట్టి, ప్రజా సేవలో ముందుండాలని సంకల్పం వ్యక్తం చేశారు.కృషి, నిబద్ధత నాయకత్వం... ఇవే విజయానికి నిదర్శనం అన్నారు.

### శోభాయమానంగా

# ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు

– చెరువుకట్ట హనుమాన్ ఆలయంలో భక్తి సందడి – జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన తూప్రాన్







**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 31:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని చెరువుకట్టపై ప్రకృతి ఒడిలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తి వైభవంతో ప్రారంభమయ్యాయి. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగుతుండగా, వేలాది భక్తులు దర్శనార్థం తరలివస్తున్నారు.మంగళవారం చైత్ర శుద్ధ చతుర్దశి సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, అంకురార్పణం, సుందరకాండ, గురు చరిత్ర పారాయణం వంటి పూజా కార్యక్రమాలతో మూడు రోజుల ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆలయ పురోహితులు శ్రీ సలాక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. హనుమాన్ మాలధారణ స్వాములు కలిసి హనుమాన్ చాలీసా పారాయణం, దండక పఠనం, రామనామ స్మరణ, భజనలు నిర్వహించగా, భక్తులు భక్తి పరవశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, వేలాది మంది భక్తులకు ప్రసాదం అందజేస్తున్నారు. ఆలయ పురోహితులు మాట్లాడుతూ, హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తుల జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. అన్నదానం వంటి పుణ్యకార్యాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.మార్చి 31 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే ఈ ఉత్సవాల్లో గణపతి పంచాయతన, సత్యనారాయణ స్వామి వ్రతాలు, హోమాలు, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

– జిల్లా విద్యాధికారి విజయ







**కౌడిపల్లి, మార్చి 31 (ప్రజా జ్యోతి):** వృత్తిలో చేసిన సేవలే వ్యక్తికి శాశ్వత గుర్తింపునిస్తాయని జిల్లా విద్యాధికారి విజయ అన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తడగంటి ఓం ప్రకాష్ పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, తరగతి గది నుంచే దేశ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ఓం ప్రకాష్ సహృదయ స్వభావంతో నలుగురితో కలిసిపోయే వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ముందుగా సహచర ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రముఖులు ఓం ప్రకాష్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఓం ప్రకాష్ దంపతులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఓం ప్రకాష్ మాట్లాడుతూ, కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తి తనకు ఎంతో మనశ్శాంతి కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు పుండరీకం గౌడ్, మాటూరి శాఖయ్య, మల్లికార్జున్, లక్ష్మీ, సాజిత్ అలీ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ

# సభ్యులుగా అంబటి బాలేష్ గౌడ్ నియామకం



– మూడవ సారి అవకాశం కల్పించిన బీజేపీ
– సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు
– బీజేపీ కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్

**దుబ్బాక ప్రతినిధి, మార్చి 31 (ప్రజాజ్యోతి)** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దుబ్బాక కు చెందిన అంబటి బాలేష్ గౌడ్ ను మరోసారి నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. బాలేష్ గౌడ్ ను రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం ఇది మూడోసారి. గతంలో బండి సంజయ్ , తర్వాత కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న సమయంలో కూడా రెండు సార్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేసారు. ప్రస్తుత బిజెపి రాష్ట్రఅధ్యక్షులు రామ్ చందర్ రావ్ కూడా మరోసారి కార్యవర్గ సభ్యులుగా నియమించారు. చిన్నప్పటి నుండి ఆరెస్సెస్, ఏబీవీపీ లలో చురుకుగా పనిచేసిన బాలేష్ గౌడ్ పార్టీ లో అంచెలంచలుగా ఎదుగుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థాయికి చేరుకున్నారు , 2000 సంవత్సరంలో బిజెపి దుబ్బాక పట్టణ అధ్యక్షులుగా పార్టీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి మండల బీజేవైఎం అధ్యక్షులు గా, బిజెపి దుబ్బాక నియోజకవర్గ ప్రచార కార్యదర్శి గా, బిజెపి దుబ్బాక అసెంబ్లీ కన్వీనర్ గా రెండు సార్లు పని చేశారు. తర్వాత బిజెపి ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండు సార్లు, తర్వాత జిల్లాల విభజన అనంతరం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గా పని చేశారు. అనంతరం రెండుసార్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పని చేసిన బాలేష్ గౌడ్ ను మళ్ళీ మూడోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమించారు. గత 26 సంవత్సరాలనుండి పార్టీలో భాధ్యతలు లేకుండా ఏనాడూ కూడా లేరు. బాలేష్ గౌడ్ ను రాష్ట్ర పార్టీ గతంలో హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికలకు ఇంచార్జిగా నెలల రోజుల పాటు పంపించింది. తర్వాత నారాయణ ఖేడ్ నియోజకవర్గానికి కూడా పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం కూడా పని చేశారు. గత సంవత్సరం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు వేములవాడ నియోజకవర్గానికి ఇంచార్జి గా పని చేసారు. పార్టీ అప్పగించిన పనిని శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తారని బాలేష్ గౌడ్ కు పేరుంది. ఈ సందర్భంగా బాలేష్ గౌడ్ మాట్లాడుతూ... నాపై నమ్మకం తో నన్ను మరోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని రాబోయే 2028 ఎన్నికలలో తెలంగాణా రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. తనని నియమించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావ్ , కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ,బండి సంజయ్ కుమార్ , పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ కె లక్ష్మణ్ , మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు గార్లకు ఈసందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

### గోదావరి జలాలతో

# కళకళలాడుతున్న చెరువులు





**సిద్ధిపేట రూరల్, మార్చి 31 , (ప్రజాజ్యోతి):** సిద్ధిపేట రూరల్ మండలం లోని పుల్లూరు గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కల సాకారమైంది. గోదావరి జలాలు గలగల పారుతూ పుల్లూరు చెరువుల్లోకి చేరడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.గోదావరి జలాలను చెరువులకు మళ్లించేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు వ్యక్తిగతంగా చొరవ తీసుకుని కాలువ తవ్వకాల పనులను ప్రారంభించారు. కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయే పరిస్థితి వచ్చిన రైతులను స్వయంగా కలిసి ఒప్పించి, వారికి నష్టం కలగకుండా తన స్వంత నిధుల నుండి పరిహారం అందించారు.కాలువ ద్వారా చెరువుల్లోకి నీరు ప్రవహించడం ప్రారంభమవడంతో పుల్లూరు గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు కలిసి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ కుంచం లతవెంకట్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశం. వార్డు సభ్యులు , జీకురు శ్రీధర్,బిఆర్ ఎస్ నాయకులు కొత్తగొల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

– నిరుపేద కండ్లలో వెలుగు నిచ్చేదే కాంగ్రెస్ పార్టీ
– ఎక్కడలేని విధంగా 6 గ్యారెంటీలను అమలు చేసిన ఏకైక పార్టీ
– నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
– 20వ వార్డు కౌన్సిలర్ ఐరేణి అఖిల– సాయి తేజ గౌడ్





**దుబ్బాక ప్రతినిధి మార్చి 31 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట కట్టుబడి ఉండి అభివృద్ధి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 20వ వార్డు కౌన్సిలర్ ఐరేణి అఖిల– సాయి తేజ గౌడ్ అన్నారు. మంగళవారం రోజున సివిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో 20 వార్డు కు కు చెందిన కటికే శేర్వాజీ, బాల లక్ష్మి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎన్నికప్పుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలు ఆకాంక్షించారని వారి కోసం గూడు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్, కిసాన్ మోర్చా నాయకులు మల్లు గారి రామచంద్రారెడ్డి,కీసరి శ్రీనివాస్, కంచర్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ నివేదికను సవరించాలి

**సిద్ధిపేట రూరల్, మార్చి 31,(ప్రజాజ్యోతి):** తెలంగాణ విద్యా కమిషన్ 2026 నివేదికలో పలు మార్పులు చేయాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత నివేదికలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు సరైన పరిష్కారాలు లేవన్నారు. యుఎస్ఎఫ్ఐ సూచించిన సవరణలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు తదితరులు పాల్గొన్నారు.



### సిద్దిపేట అభివృద్ధికి

# పురపాలక మండలి పచ్చజెండా




**సిద్ధిపేట, మార్చి 31 , (ప్రజాజ్యోతి):** సిద్ధిపేటను మరింత శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు పురపాలక సంఘం కట్టుబడి పనిచేస్తోందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తెలిపారు.మంగళవారం ఆమె అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో 36 అజెండా అంశాలకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పట్టణంలో పన్నుల వసూళ్లలో కృషి చేసిన సిబ్బందిని అభినందించారు.సమావేశంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు ప్రతిపాదన, బ్రిడ్జిపై వీధి దీపాల ఏర్పాటు, కొత్త మంచినీటి ట్యాంక్ ద్వారా పలు వార్డులకు నీటి సరఫరా వంటి కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ అశ్రిత్ కుమార్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



### రసులాబాద్‌లో

# శ్రమదాన కార్యక్రమం

– 3వ వార్డులో శుభ్రత పనులు
– ప్రజల భాగస్వామ్యం అభినందనీయం



**కొమురవెల్లి మార్చ్ 31 (ప్రజా జ్యోతి):–** మండలంలోని రాసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం 3వ వార్డులో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది, బౌద్ధార్ గ్రామ ప్రజలు మరియు యువకులు పాల్గొని శుభ్రత పనుల్లో చురుకుగా పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## పరిగి సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు

**మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే టీఆర్ఆర్**






**పరిగి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా మున్సిపల్ బడ్జెట్ రూపకల్పన జరుగుతోందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతి వార్డుకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, కమిషనర్ వెంకటయ్య, వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో స్వచ్ఛమైన మంచినీరు

**- రూ.11 లక్షలతో ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు**
**- ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ మార్చ్ 31 ప్రజా జ్యోతి :** ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు సరఫరాకు వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసినట్టుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు మార్కెట్‌లోని చిరు వ్యాపారులకు, వినియోగ దారులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి వ్యాపారులతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ మార్కెట్‌కు వచ్చిన సమయంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఇక్కడి చిరు వ్యాపారులు కోరారని రజిత పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు ఈమేరకు రూ. 11 లక్షల నిధులతో దీనిని ఏర్పాటు చేశామన్నారు ఇదే కాకుండా దీని నిర్వహణను సైతం పొదుపు సంఘాల మహిళలకు అప్పగించామన్నారు కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ సల్ల ప్రభాకర్ రెడ్డి తుమ్మల దేవి రెడ్డి నోముల సురేష్ మేశెట్టి రాఘవేంద్ర గుప్తా బుసం రఘునాథ్ రెడ్డి సేటు పూజారి హనుమంతు తుమ్మల రాజేందర్ రెడ్డి, ఎం శ్రీనివాస్ రాజు,పి హనుమంత్ రెడ్డి, సీఎహ్ దేవేందర్, ఎస్ బాలరాజు ఎస్ శ్రీనివాస్, ఎస్ తరుణ్, ఎస్ మహేష్,అశ్విన్ రెడ్డి, భద్రప్ప, వెంకటేష్, ప్రసాద్ శ్రీనివాస్ మహేష్, వేణు గోపాల్ రెడ్డి, శేఖర్, మల్లేష్,మోహన్ నాయక్,జనగామ జయ లక్ష్మి గుండెల్లి అనిత అడ్ల సుశీల కొండ మడుగు రేణుక సువర్ణ పీరాంబి సిద్దమ్మ,లత బోడ బాలమ్మ, లక్ష్మి భాయ్ రేణుక రాధా పూల లక్ష్మి వీర మని మహేహశ్వరి, హేమలత కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారి రాజారెడ్డి కారిడార్‌గా నామకరణం

**- స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకుంటున్న బండారి రాజారెడ్డి అభిమానులు**







**ఉప్పల్ మార్చు 31 ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన "ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్"కు "శ్రీ బండారి రాజిరెడ్డి కారిడార్"గా నామకరణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.104కు సంబంధించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మా అన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ బండారి రాజిరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఈ నామకరణం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇదే విధంగా ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధుల మంజూరు

**- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.కోటి 29 లక్షల నిధులు**
**- కాలనీ వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ మార్చి 31 ప్రజా జ్యోతి :** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఏకంగా రూ. 1కోటి 29 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు త్వరలోనే మిగతా కాలనీలలో అభివృద్ధి పనులకు కూడా భారీ నిధులను మంజూరు చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు మేడ్చల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ లోనే వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. మంజూరైన నిధులు.. చేపట్టబోయే పనుల వివరాలు. రామంతాపూర్ బాగాయత్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీ లో రూ. 24 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీ లో రూ. 41 లక్షల తో అండర్ డ్రైనేజీ నిర్మాణం. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ రూ. 16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ బాలకృష్ణ నగర్‌లో రూ. 48 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం. మంజూరు చేయించి నాలుగు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అయా కాలనీ వాసులకు అందజేశారు ఈ కార్యక్రమం లో సత్యానగర్,బాలకృష్ణ నగర్ శ్రీనగర్ కాలనీ,లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు

# ఖాన్ కాలనీలో ప్రమాదకర విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం





**- కౌన్సిలర్ సమీనా తాహేర్ అలీ ఫిర్యాదుతో స్పందించిన విద్యుత్ శాఖ**
**- కాలనీవాసుల ఆనందం**

**పరిగి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీ పరిధిలోని ఖాన్ కాలనీలో ప్రమాదకరంగా వేలాడుతూ నేలను తాకుతున్న విద్యుత్ తీగల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఈ సమస్యపై కౌన్సిలర్ సమీనా బేగం మీర్ తాహేర్ అలీ గత సంవత్సరం నవంబర్ నెలలో విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా, శాఖ అధికారులు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టారు. 13 వ వార్డు ఖాన్ కాలనీలో విద్యుత్ స్తంభాలకు అనుసంధానమైన కొన్ని తీగలు చెట్ల మధ్యగా వెళ్లి, కొన్ని చోట్ల నేలను తాకుతూ ఉండటంతో వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ ఘటనలు చోటుచేసుకున్నాయి. కాలనీలో చిన్నారులు ఎక్కువగా సంచరిస్తుండటంతో తల్లిదండ్రులు భయాందోళనలకు గురయ్యారు. ఈ నేపథ్యంలో గత సంవత్సరం నవంబర్ నెలలో తన పదవి కాలం పూర్తి అయిన కూడ ప్రజల సమస్యల పట్లా రాజీపడని కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ విద్యుత్ శాఖకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాని అప్పుడు స్పందించని అధికారుల దృష్టికి మళ్లీ 29 మార్చి న ప్రజాజ్యోతి తో పాటు వివిధ పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకుని రావడంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ఫిర్యాదును పరిశీలించి మంగళవారం సంభందిత స్థలాన్ని సందర్శించి, ప్రమాదకరంగా ఉన్న తీగలను స్తంభాలకు బిగించి నూతనంగా విద్యుత్ స్థంభం ఏర్పాటు చేశారు. ఈ సమస్య పరిష్కారంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో 14 వార్డు గా వున్నఈ కాలనీ ప్రస్తుతం 13వ వార్డు పరిధిలోకి వచ్చిన విషయం తెలిసందే. అనంతరం కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ అప్పట్లో పదవీ లో లేనప్పటికీ ప్రజల సమస్యలపై స్పందించిన కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ ప్రజాసేవకు ఇది నిదర్శనమని స్థానికులు ప్రశంసించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ స్పందించి చర్యలు తీసుకున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో చిన్నారులు సురక్షితంగా సంచరించగల పరిస్థితి నెలకొనడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మౌనిక, కాలనివాసులు అంజద్, అహ్మద్ తోపాటు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో పురపాలక బడ్జెట్ సమావేశం








**- రూ.330 కోట్ల నిధులతో మున్సిపల్ అభివృద్ధికి కృషి**
**- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 31 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య ఆధ్వర్యంలో సోమవారం పురపాలక సంఘం వార్షిక బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఎక్స్ అఫిషియో హోదాలో హాజరయ్యారు. వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్, కమిషనర్ విక్రం సింహ్ రెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, నూతన పాలక వర్గానికి అభినందనలు తెలుపుతూ, బడ్జెట్‌పై అవగాహన కోసం త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వికారాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, శివసాగర్ చెరువు ఆధునికీకరణ, పార్క్ ఏర్పాటు వంటి పనులు చేపడతామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, త్రాగునీరు--సాగునీటి సమస్యల పరిష్కారం కోసం పాలమూరు--రంగారెడ్డి పథకాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. టియుఎఫ్ఐ డిసి ద్వారా రూ. 60 కోట్లు, హెచ్ఎండిఏ ద్వారా రూ. 270 కోట్లు మంజూరు అవుతా యని వెల్లడించారు. అనంతగిరి అభివృద్ధికి రూ. 1000 కోట్ల ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజకీయ భేదాలు పక్కనబెట్టి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. చైర్‌పర్సన్ గడ్డం అనన్య మాట్లాడుతూ, వార్డు సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. మున్సిపల్ సిబ్బందిపై అవగాహన పెంచుకుని సమన్వయంతో పనిచేయాలని సభ్యులకు సూచించారు. అదనపు నిధుల కోసం ప్రభుత్వాన్ని కోరారు.

## నటించేవారిని కాదు నిజాయితీగా నిలిచేవారిని

# గుర్తించే సమాజం కావాలి

**బయటి ముసుగుల కంటే అంతరంగ స్వచ్ఛతే మనిషి అసలు విలువను నిర్ణయిస్తుంది**

**నాగారం, మార్చి 31, ప్రజాజ్యోతి :** మన సమాజంలో మనిషి నిజ స్వభావం కంటే అతను బయటకు ఎలా కనిపిస్తున్నాడన్నదానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. సోషల్ మీడియా కాలంలో ఇది మరింత తీవ్ర మైంది. మనం ఎవరో చూపించడానికి కంటే, ఎవరో అనిపించడానికి ఎక్కువ శ్రమిస్తున్నాం. కానీ ఈ ముసుగులు శాశ్వతం కావు. మన నిజ స్వరూపం ఎప్పటికైనా బయటపడుతుంది. అందుకే నటించేవారు ఉన్నంతకాలం నిజాయితీగా బతికేవారు ఒంటరిగా ఉంటారు అనే భావం ఎంతో లోతైన సత్యాన్ని ప్రతిబింబిస్తుంది నేటి ప్రపంచంలో చాలా మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం నటనను ఆయుధంగా మార్చుకుంటు న్నారు. స్నేహం పేరుతో దగ్గరవుతూ అవసరం పూర్తయిన తర్వాత దూరమవుతున్నారు. ఇది కేవలం వ్యక్తిగత సంబంధాలకే కాదు, సమాజపు నైతిక విలువలపై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతోంది. నిజాయితీ, నమ్మకం, నిబద్ధత వంటి విలువలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే భవిష్యత్ తరాలకు మానవ సంబంధాలపై నమ్మకం తగ్గిపోతుంది. అయితే నిజాయితీగా ఉండటం సులభం కాదు. నిజాయితీకి కొన్నిసార్లు నష్టం కూడా ఎదురవుతుంది.కానీ అది తాత్కాలికం మాత్రమే. నిజాయితీగా బతికేవారికి అంతరంగ శాంతి ఉంటుంది వారు నిద్రపోయే ముందు తమ మనస్సాక్షికి సమాధానం చెప్పగలరు ఇది నటనతో పొందలేని గొప్ప సంపద మనిషి జీవితంలో నిజమైన విజయమంటే అదే సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి వ్యక్తి తనలోని నైతిక విలువలను కాపాడుకోవాలి పిల్లలకు చిన్నప్పటి నుంచే నిజాయితీ, బాధ్యత, నిబద్ధత వంటి విలువలను నేర్పాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, నాయకులు అందరూ తమ ప్రవర్తన ద్వారా ఆదర్శంగా నిలవాలి మాటలకన్నా మన పనులు గొప్ప సందేశాన్ని ఇస్తాయి. సామాజికంగా మనం చేయాల్సింది ఒకటే నటించే వారిని ప్రోత్సహించడం కాదు నిజాయితీగా జీవించే వారిని గుర్తించి గౌరవించడం అప్పుడు మాత్రమే మంచి విలువలు పెరుగుతాయి నిజాయితీగా ఉన్నవారు ఒంటరిగా అనిపించకుండా సమాజం వారిని ఆదరించాలి ఇది ప్రతి బాధ్యతగల పౌరుడి కర్తవ్యం మన జీవితంలో నటనకు తాత్కాలిక ప్రాధాన్యం ఉండొచ్చు కానీ నిజాయితీకి శాశ్వత గౌరవం ఉంటుంది మనం ఎవరమో అదే రూపంలో ఉండగలిగితేనే మనిషిగా మన విలువ పెరుగుతుంది.

కాబట్టి ప్రతి ఒక్కరూ తమలోని నిజాయితీని కాపాడుకుంటూ, సమాజంలో నైతిక విలువలను నిలబెట్టే దిశగా అడుగులు వేయాలిఇదే సుస్థిరమైన, సన్మార్గమైన సమాజ నిర్మాణానికి మార్గం.

## భయం నుండి విశ్వాసం వైపు ఆధునిక భారత వ్యూహం ప్రపంచానికి మార్గదర్శకం

**దృఢ రక్షణ ధర్మబద్ధ దౌత్యం**
**సమగ్ర అభివృద్ధి ఇదే నూతన భారత దిశ**



**నాగారం, మార్చి 31, ప్రజా జ్యోతి :** ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న రాజకీయ, ఆర్థిక, భద్రతా సమీకరణాల మధ్య భారత్ చేపట్టిన వ్యూహాత్మక దిశ ఒక గొప్ప పరివర్తనకు ప్రతీకగా నిలుస్తోంది.ఒకప్పుడు అనిశ్చితి, ఆధారపడే పరిస్థితులు, భద్రతా ఆందోళనలు దేశాన్ని వేధించగా, నేడు అదే భారత్ దృఢమైన సంకల్పంతో సమగ్ర వ్యూహంతో ప్రపంచ వేదికపై విశ్వసనీయ నాయకత్వంగా అవతరించింది. ఆధునిక భారత వ్యూహం అనేది కేవలం సైనిక శక్తి పెంపు లేదా ఆర్థికాభివృద్ధి మాత్రమే కాదు అది భద్రత, దౌత్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, మానవతా విలువల సమన్వయంతో కూడిన సమగ్ర దృష్టికోణం. ఈ మార్పు భారత పౌరుల మనసుల్లో భయం స్థానంలో విశ్వాసాన్ని నింపగా ప్రపంచ దేశాల్లో గౌరవాన్ని పెంచింది భారతదేశం ప్రస్తుతం అనుసరిస్తున్న రక్షణ వ్యూహం స్వావలంబనకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోంది దేశీయంగా ఆయుధాల తయారీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సరిహద్దుల భద్రతపై ప్రత్యేక దృష్టి వంటి చర్యలు దేశాన్ని మరింత భద్రమైనదిగా మార్చాయి సైనిక శక్తి పెంపు కేవలం యుద్ధ సిద్ధత కోసం కాదు శాంతిని కాపాడేందుకు అవసరమైన నిరోధక శక్తిగా పనిచేస్తోంది ఈ దృఢ రక్షణ వ్యవస్థ ప్రజలకు మానసిక భరోసాను కల్పిస్తూ దేశంలో స్థిరత్వాన్ని నెలకొల్పుతోంది.ఇక విదేశాంగ విధానంలో భారత్ అనుసరిస్తున్న దౌత్య వ్యూహం విశిష్టతను సంతరించుకుంది. పరస్పర గౌరవం, సమానత్వం, సహకారం అనే విలువలతో ప్రపంచ దేశాలతో సంబంధాలను బలోపేతం చేస్తోంది సంక్షోభ సమయాల్లో ఇతర దేశాలకు సహాయం చేయడం, ప్రకృతి విపత్తుల సమయంలో మానవతా సహకారం అందించడం, ఆరోగ్య రంగంలో ఔషధాలు, వ్యాక్సిన్లు పంపిణీ చేయడం వంటి చర్యలు భారత్‌ను ఒక బాధ్యతగల, విశ్వసనీయ మిత్రదేశంగా నిలబెట్టాయి. శక్తి ఉన్న దేశాలు సాధారణంగా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తే భారత్ మాత్రం సహకారాన్ని ప్రోత్సహిస్తూ ప్రపంచం ఒక కుటుంబం అనే భావనను ఆచరణలో చూపిస్తోంది.ఆర్థిక రంగంలో భారతదేశం తీసుకుంటున్న సంస్కరణలు దేశాన్ని వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా మార్చాయి. పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారదర్శక విధానాలు, పారిశ్రామిక వృద్ధికి ప్రోత్సాహం వంటి చర్యలు దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. డిజిటల్ మార్పు ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం స్టార్టప్‌లకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి కార్యక్రమాలు ఆర్థిక వ్యవస్థను బలపరుస్తున్నాయి ఈ ఆర్థిక శక్తి దేశ విదేశాంగ విధానానికి కూడా బలమైన పునాది అందిస్తోంది. సాంకేతిక రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి కూడా విశేషంగా నిలుస్తోంది అంతరిక్ష పరిశోధనలు, డిజిటల్ సేవలు, ఆరోగ్య సాంకేతికత వంటి రంగాల్లో దేశం సాధించిన విజయాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి సాంకేతిక స్వావలంబన ద్వారా దేశం భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటోంది. ఈ సమగ్ర వ్యూహం ఫలితంగా భారత్ నేడు "శక్తితో శాంతి" అనే సిద్ధాంతాన్ని అనుసరిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. యుద్ధాన్ని కోరుకోకుండా, అవసరమైతే దృఢంగా నిలబడే ధైర్యం, సహకారంతో ముందుకు సాగే సంస్కారం భారతదేశాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ప్రజల మనసుల్లో నమ్మకం, గర్వం పెరుగుతుండగా, ప్రపంచ దేశాల్లో భారత్‌పై విశ్వాసం మరింత బలపడుతోంది.నేటి భారత్ కేవలం అభివృద్ధి చెందుతున్న దేశం కాదు అది ప్రపంచాన్ని ప్రభావితం చేసే శక్తి, విలువలను ఆచరణలో చూపించే నాయకత్వం భవిష్యత్తుకు మార్గదర్శకం భయం నుంచి విశ్వాసం వైపు జరిగిన ఈ ప్రయాణం ప్రతి భారతీయుడి గర్వకారణం మాత్రమే కాకుండా ప్రపంచానికి ఒక సందేశం శక్తి ధర్మం మానవత కలిసినప్పుడు నిజమైన నాయకత్వం ఎలా ఉంటుందో భారత్ చూపిస్తోంది.

ప్రొఫెసర్ జె.వి.రంగేశ్వర రెడ్డిరాజకీయ విశ్లేషకుడు

## శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, మార్చి 31 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర నూతనంగా ఏర్పాటుచేసిన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై పరిగి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఆధార్ నమోదు, అప్డేట్ సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకురాలు వరలక్ష్మీదేవికి ఘన వీడ్కోలు



**పరిగి, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** పరిగి మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకురాలిగా సేవలందించిన కె.వరలక్ష్మీదేవి మంగళవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి పరిగి శాసనసభ్యులు డా.టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, వరలక్ష్మీ దేవి తన పదవీకాలంలో సమర్థంగా సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పరిగి మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సర్పంచులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, అలాగే వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండల పరిషత్ కార్యాలయాల సిబ్బంది, అదేవిధంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఉపకార నిర్వాహక ఇంజనీరు సుబ్రహ్మణ్యం, మండల విద్యాధికారి అంజయ్య, మండల వ్యవసాయ అధికారి రజిత, గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ ఉష పాల్గొని వరలక్ష్మీదేవికి ఘనంగా వీడ్కోలు తెలిపారు.

## ఆనంద దత్తసాయి దేవాలయ 7వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :** బేగంపేట్ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న ఆనంద దత్తసాయి దేవాలయంలో 7వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు మరియు పూజారులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను ఆలయ మర్యాదలతో ఘనంగా ఆహ్వానించారు. అనంతరం దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే లక్ష్మీనరసింహస్వామి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించారు. దేవాలయ వార్షికోత్సవ వేడుకలు భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో కొనసాగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చందన్ సింగ్, నందిని, విశ్వనాథ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## "పల్లె కృష్ణమూర్తి సేవలు అభినందనీయం

**- ఉద్యోగ విరమణ ఘన సన్మాన మహోత్సవం**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మంగళవారం నాడు సంగారెడ్డి టిఎస్ ఆర్టిసి డిపోలో 31 మార్చి 2026 విశిష్ట సేవలందించిన పల్లె కృష్ణమూర్తి ఏడిసి ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్థానిక సంగారెడ్డి ఆర్టీసీ డిపో ఆర్ఎం, డిపో మేనేజర్, ఎఫ్ఎం,మరియు తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు చాలామంది విచ్చేసి పల్లె కృష్ణమూర్తి వారి సతీమణి సువర్ణ శాలువాతో సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ తెలుగుదేశం పార్టీ నేత గద్దె విజయ్ నేత మల్కాజిగిరి టిడిపి అట హాక కమిటీ సభ్యుడు సామాజికవేత్త పల్లె కృష్ణమూర్తి గారిని మరియు సువర్ణ గారిని శాలువా మరి గజమాలతో సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో, గోపాల్ గుండు చంద్రమౌళి జై, గుండు అంజనేయులు, యాగిరి, మరియు అర్జున్ బంధుమిత్రులు పాల్గొనడం జరిగినది.

### ఆవ్వుల పోతురాజు
# పుస్తకానికి రాష్ట్రస్థాయి పురస్కారం






**సత్తుపల్లి మార్చి31(ప్రజా జ్యోతి)** నాన్నే నాహీరో కథల పుస్తకాన్ని రాసి బాల సాహిత్యకారునిగా పలువురి ప్రశంసలు పొందిన సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయి పురస్కారం లభించింది. ఈ సమాచారాన్ని తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతికృష్ణ ద్వారా తమకు సమాచారం అందినట్లు గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మంగళవారం పత్రికలకు తెలియచేసారు. ఎం.ఎల్.ఎస్.స్నిగ్ధారెడ్డి బాలసాహిత్య పురస్కారం-2026 కొరకు ఆ సంస్థ బాల సాహిత్య పుస్తకాలను ఆహ్వానించగా మొత్తం 95 పుస్తకాలు పరశీలన నిమిత్తం ఆ సంస్థకు అందాయి.వాటిలో రెండు పుస్తకాలు మాత్రమే రాష్ట్ర స్థాయి బహుమతికి ఎంపిక అయ్యాయి.ప్రముఖ బాల సాహిత్య కారులు వడ్డేపల్లి వెంకటేష్ రాసిన పిల్లల జాబిల్లి కథల పుస్తకం ఒకటి కాగా సత్తుపల్లి విద్యార్థి ఆవుల పోతురాజు రాసిన నాన్నే నాహీరో రెండవ పుస్తకంగా ప్రోత్సాహక బహుమతికి ఎంపిక అయింది.జులై నెలలో హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో పోతురాజు ఈ పురస్కారం అందుకోనున్నారు.

సత్తుపల్లి విద్యార్థి పోతురాజు రచనకు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించడం పట్ల సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హర్షం వ్యక్తం చేసారు.పోతురాజుకు దక్కిన ఈ బహుమతి సత్తుమండలానికి దక్కిన గౌరంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు, సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే సోందు,తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి అభినందనలు తెలియచేసారు.ప్రస్తుతం పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న ఆవుల పోతురాజు మాట్లాడుతూ తనకు ప్రోత్సాహక బహమతి లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చదువుతో పాటు రచనా వ్యాసంగాన్ని కూడా కొనసాగిస్తానని తెలిపారు.

## సింగరేణిలో సాలార్ షరీఫ్ సేవలు అమోఘమైనవి

- ఘనంగా సన్మానించిన ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, పిట్ సెక్రటరీ సీతారామరాజు




**సత్తుపల్లి మార్చి31(ప్రజా జ్యోతి)** జేవిఆర్ ఓసి లో 27 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకొని మంగళవారం పదవి విరమణ పొందుతున్న సాలార్ షరీఫ్ ఇ పి ఆపరేటర్ సేవలు అమోఘమని ఐ.ఎన్.టి యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అన్నారు. ఆయన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, వారి బృందం తో కలిసి సాలార్ షరీఫ్ ను ఘనంగా సన్మానించినారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబం అంతా కూడా మంచి స్థానంలో స్థిరపడ్డారు. సింగరేణిలో మంచి పేరు కలిగి, నిబద్ధతతో పనిచేసే వారని, పని విషయంలో కానీ,తన వ్యక్తిగత విషయంలో గాని, ఎటువంటి రీమార్క్ లేకుండా చాలా సంతోషంగా పదవి విరమణ పొందుతున్నందుకు వారి శేష జీవితం, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని వారిని వారి కుటుంబ సభ్యుల ను ఆ భగవంతుడు ఎల్లవేళలా తోడు ఉండి,కాపాడాలి అని అని కోరారు.ఈ కార్యక్రమం లో డి.ఎల్.ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీధర్, సురేష్, కిషన్ రావు, ఐ వి రెడ్డి, కల్లూరి నరేందర్, ఖాజా, చంద్రశేఖర్, చంద్ర మౌళి,గాలి వెంకటేష్, జనగాం శ్రీనివాస్, రాము, లింగమూర్తి, ఇక్బాల్, సుదర్శన్, కొమరయ్య, సది, శ్రీనివాస చారి, చెరుకు రాజు, గౌస్, శ్రీనివాస్, రాజు, అశోక్ నాయకులు కార్యకర్తలు, డి ఎల్ ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పౌరహక్కులపై అవగాహన సదస్సు

- అందరూ సమానమనే భావం కలిగి ఉండాలి: తహశీల్దార్
- బలవంతునికి బలహీనునికి ఒకే హక్కు ఉంటుంది: ఎంపీడీవో



**కల్లూరు మార్చి 31 : ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ, కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తహసిల్దార్ బ్రహ్మేశ్వర్ రావు ఎంపీడీవో డి చంద్రశేఖర్ పాల్గొన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రక్షణ భాగంగా మారుతున్న సమాజం దృష్ట్యా ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కలిగి కులం మాత ప్రాథమికంగా షెడ్యూల్ కులాలు ఎస్సీ ఎస్టీ బీసీ లతో అందరూ సమానమనే భావంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బావ స్వతంత్ర హక్కు స్వేచ్ఛ హక్కు బలవంతునికి బలహీనునికి ఒకే హక్కు ఉంటుందని అన్నారు. వ్యక్తికి మరొక వ్యక్తికి తెలిసి, తెలియక వివక్షత కొరపడకుండా వాటి నిర్మూలనకు అందరూ సమానత్వం ధోరణి కలిగి ఉండాలని అన్నారు. పౌర హక్కుల పై వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు పౌర హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యల గురించి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, గ్రామ సర్పంచ్ కాటంనేని విజయలక్ష్మి వెంకటేశ్వరరావు, వైస్ సర్పంచ్ పి. రాధాకృష్ణ, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, వల్లభనేని రవి, సెక్రటరీ లక్ష్మణరావు, జిపిఓ మహేష్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రామకృష్ణ బిసి హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరరావు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# వామ్మో మృత్యువ్ తీగలు

- ఇండ్ల మీద నుండి ప్రమాదకరంగా విద్యుత్ తీగలు
- గతంలో కరెంట్ షాక్కొట్టి బిడ్డతల్లి మృతి.. అయినా చలనం లేని అధికారుల వైఖరి..





**ఖమ్మం వైరా మార్చి 31 ప్రజా జ్యోతి** వైరా పురపాలక పరిధిలోని 18 వ వార్డు పల్లిపాడులో సుమారు 40 ఇండ్ల మీదుగా 11 పేస్ లైను ఉన్నది. ఈ లైన్ ద్వారా కొణిజెర్ల నుండి పల్లిపాడు, శాంతినగర్, కొత్తలంబాడి తండా, లాలాపురం, దిద్దుపూడి వార్డుల నివాసులకు విద్యుత్ సరఫరా అవుతుంది. ఓవర్ లోడ్ విద్యుత్ సప్లై అవుతున్న తీగలు కావడంతో, దగ్గరగా ఉన్నా కూడా షాక్కొట్టే ప్రమాదం ఉంది. అయితే గత కొన్ని ఏళ్లుగా ఈ లైన్ కింద నలభై కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రతిరోజు భయంగానే జీవిస్తున్నారు వర్షాకాలంలో ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని బ్రతికే పరిస్థితి ఉన్నది. గాలిదుమ్ములు వచ్చినప్పుడు తీగలు ఒకదానికి ఒకటి రాసుకొని నిప్పులు చెలరేగి ఇండ్ల మీద పడుతున్నాయి. నివాస కుటుంబాలు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు గతంలో ఈ తీగల కింద ఉన్న కుటుంబంలో ఓ చిన్నపిల్ల తల్లి తడిబట్టలారేస్తుండగా, వరుసపు నీరు తీగల నుండి జాలువారి ఆ యువతకి షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన అప్పట్లో పెద్ద ఆందోళన లేపింది. అధికారులు విద్యుత్ లైన్ తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఏళ్లు గడుస్తున్న ఇప్పటికీ, విద్యుత్ లైను ఇళ్ళ మీద నుండి తొలగించి, మెయిన్ రోడ్డు పక్కనుండి వైరా వరకు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు మార్పు జరగలేదు. గత మున్సిపాలిటీ పాలనలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. చూస్తుండగానే ఐదేళ్లు గడిచిపోయాయి. ఇప్పుడు కొత్త పాలకవర్గం వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నచోట ఎక్కడైనా కరెంటు తీగలు అడ్డుగా వస్తే ఆ లైన్ ఎంత ఖర్చయినా, విద్యుత్తు సప్లై లైన్లు మార్చాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయితే 18వ వార్డులో ఒక ఇందిరమ్మ ఇంటి మీద నుంచి 11పేస్ లైను వచ్చింది. మంగళవారం విద్యుత్ అధికారులు ఆ ఇంటి వరకే తప్పించి మార్చటం జరిగింది మిగతా ఇళ్ళ మీద నుండి ఉన్న విద్యుత్ తీగలను యధావిధిగా ఉంచారు. ఎంతో ప్రమాదకరంగా ఇండ్ల మీద నుంచి ఉన్న విద్యుత్తు లైను వెంటనే మార్చాలని బాధిత కుటుంబాలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిత్యం ప్రమాదం పొంచి ఉన్న లైన్లను మార్చి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజా ప్రతినిధి18 వ వార్డు కౌన్సిలర్ గోరంట్ల శ్రీదేవి పిచ్చారావు విద్యుత్ అధికారులను కోరారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలి



**ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి:** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని బిఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, జిల్లా నాయకుడు సిలువేరు సత్యనారాయణ లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు లపై ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాయకుల పనితీరు మాట విధానం ఏ విధంగా ఉంది కొత్తగా అధికారంలోకి వచ్చిన మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట విధానం ఏ విధంగా ఉందో ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా పాలన అని చెప్పుకుంటూ మాటలతోనే బురిడీ కొట్టించే పరిపాలన చేస్తున్నారే తప్ప ఎక్కడ కూడా ప్రజలకు ఉపయోగకరమైన పని కానీ ప్రజలు మెచ్చే విధమైన భాష కానీ మాట్లాడిన దాఖలాలు లేవని విమర్శించారు. రాఘవ కన్స్ట్రక్షన్ గొప్ప గొప్ప ప్రాజెక్టులు నిర్మించిందని అనడం సరి కాదన్నారు. ఇప్పటికైనా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ ఇల్లందు ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, మాజీ వార్డు కౌన్సిలర్ తోట లలితా శారదా, నాయకులు అజ్మీరా బావ్ సింగ్ నాయక్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, చాంద్ పాషా, మీర్జా బేగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణను పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన మున్సిపల్ ఎలక్ట్రిషన్ వర్కర్ కామల్ల కృష్ణను ఏఐటీయూసీ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఇటీవల స్తంభంపై ఎలక్ట్రిషన్ పనిచేస్తుండగా అక్కడి నుంచి జారి కిందపడి చేయి విరిగిన నేపథ్యంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు ఖమ్మం నగర కార్పొరేటర్ బి.జి. క్లెమెంట్, ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు , 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు, ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్,తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టార్ట్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరే కంటి కృష్ణ , ఖమ్మం నగర కార్యదర్శి నాగేంద్రబాబు, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి, యువజన సంఘం సభ్యుడు మిరియాల నరుణ్ తేజ్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీఓ యర్రయ్య



**నేలకొండపల్లి, మార్చి 31 ప్రజా జ్యోతి:** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం,యర్రయ్య సూచించారు. మండలం లోని తిరుమలాపురం లోని అంగన్వాడీ కేంద్రం ను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. చిన్నారుల కు అందిస్తున్న పౌష్టికాహారం ను తనీఖీ చేశారు. అంగన్వాడీ టీచర్, ఆయా లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు అందించే పౌష్టికాహారం ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చిన్నారులకు ఆటా. 'పాటలతో విద్య నేర్పించేందుకు కేంద్రాలు పని చేస్తున్నాయని అన్నారు. ప్రాథమిక విద్య కేంద్రాలు గా అంగన్వాడీలు పని చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, అంగన్వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# తాటి ముంజ భలే మజా

- వేసవి తాపానికి ఉపశమనం - మార్కెట్‌లోకి వస్తున్న తాటి ముంజలు! - ఆరోగ్యానికి ఎంతో మేలు



**ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి:** తాటి ముంజలనగానే నోట్లో నీళ్లూరుతాయ్... వీటిని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఈమండే ఎండల్లో చల్లని ముంజలు తింటే ఆ మాజానే వేరు. వేసవి తాపానికి ఉపశమనం. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఒకప్పుడు పల్లెల్లో పుష్కలంగా దొరికే తాటి ముంజలు ప్రస్తుతం పట్నాల్లో సైతం లభిస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్ లోకి వచ్చేశాయి. నగరాలు, పట్టణాల్లో రహదారుల వెంబడి కుప్పలు కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. లేత ముంజలు రూ. 20 ఒకటి, ముదిరినవి రూ.25 రెండు చొప్పున విక్రయిస్తున్నారు. ఎండాకాలం వచ్చిందంటే చాలు పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా తెల్ల తెల్ల ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ కనిపిస్తాయి.. నోరూరిస్తాయి. తెలంగాణలో తాటి కల్లు ఎంత ఘనమో.. తాటి ముంజలు కూడా అంతే ఘనమే. తాటి ముంజలకు అంతర్జాతీయగాను పేరుంది. "ఐస్ ఆపిల్స్" అంటూ ఆపిల్ పండ్లకు సరిసమానమైన స్థానం ఇచ్చారు. తాటి ముంజల్ని తాటికన్నులు అని అంటారు. పోషకాల్లో మేటి అయిన ముంజల ముచ్చట్లు.



**తక్షణ ఎనర్జీ!**

వేసవి అంటేనే మండే ఎండలు. భానుడి ప్రతాపం నుంచి బయట పడేందుకు రకరకాల దారులు వెతుకుతుంటారు. కడుపులో చల్లచల్లగా ఎం వేద్దామా అని ఎదురు చూస్తుంటారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ఓ చక్కటి పరిష్కారం తాటి ముంజలు. వీటిలో నీటి శాతం పుష్కలం. నాలుగు ముంజలు గుటుక్కుమనిపిస్తే డీ హైడ్రేషన్ సమస్యే ఉండదని నిపుణులు తేల్చారు. అదనంగా తక్షణ ఎనర్జీ.




**తాటి ముంజల వల్ల మేలు అంతా ఇంతా కాదు**

మన దాహార్తిని తీర్చి, శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. ఎన్నో పోషకాలను అందిస్తాయి. తాటి ముంజల్లో విటమిన్-బి, ఐరన్, కాల్షియం పుష్కలం. వీటిలోని నీరు అధిక బరువు సమస్యను పరిష్కరించడంలో సాయపడుతుంది. వికారం, వాంతులు వంటి లక్షణాలు ఇబ్బంది పెడుతున్నప్పుడు తాటి ముంజలను తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కొంతమందికి ఎండాకాలం మొహం మీద పొక్కులు వస్తుంటాయి. ముంజలను కనుక తింటే ఆ ఇబ్బంది ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు. తాటి ముంజలకు ఔషదగుణం ఉంది. లివర్ సమస్యలు నియంత్రణలోకి వస్తాయి. వీటిలోని పొటాషియం శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని ఉష్ణోగ్రత తగ్గుముఖం పడుతుంది. జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. ముక్యంగా చిన్న పిల్లలకు, వయసు పైబడిన వారికి ముంజలు మరింత మంచి ఆహారం.

**పొట్టు తీయకుండా తినాలి!**

చాలా మంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజలను పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది. కొబ్బరిని ఇష్టపడే వారందరూ తాటి ముంజలను కూడా ఇష్టపడతారు. దీని రుచి లేత కొబ్బరి మాధుర్యాన్ని తలపిస్తుంది. అలసిన వేళ ముంజలు మహా శక్తినిస్తాయి. ఇంకెందుకు ఆలస్యం చేయకుండా ఈ వేసవిలో తాటి ముంజలను తిని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.



# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి..

దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.

వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

## బిజెపిలో చేరిన టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్

### మంత్రులు కిరణ్ రిజిజు,ముందార్ సమక్షంలో చేరిక

న్యూఢిల్లీ,మార్చి31(ప్రజాజ్యోతి): టెన్నిస్ దిగ్గజ క్రీడాకారుడు, 18 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ విజేత లియాండర్ పేస్ భారతీయ జనతా పార్టీలో మంగళవారంనాడు చేరారు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, సుకాంత మజుందార్ సమక్షంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో లియాండర్ పేస్ పోటీ చేసే అవకాశం ఉంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

పార్టీలో చేరే అవకాశం ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు ఈ సందర్భంగా లియాండర్ పేస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది టికెట్ వ్యవహారం కాదని, ఇదో బాధ్యతని చెప్పారు. 'ఖేలో ఇండియా'తో దేశానికి, యువతకు సేవచేసే అవకాశం తనకు వచ్చిందన్నారు. యువతకు ప్రధానమంత్రి ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని అదే అకింతభావంతో యువతపై తాను దృష్టి సారిస్తానని చెప్పారు. లియాండర్ పేస్‌కు కోల్‌కతా వంటి అర్బన్ ప్రాంతాల్లో మంచి గుర్తింపు ఉండటంతో ఆయనను పశ్చిమబెంగాల్ ఎన్నికల బరిలో దింపాలని బీజేపీ ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. పేస్‌కు ఉన్న క్లీన్ ఇమేజ్‌తో ఎగువ మధ్య తరగతి ఓటర్లు, పట్టణ ప్రాంత నియోజకవర్గాలు, క్రీడాభిమానులను మరింతగా ఆకర్షించవచ్చని బీజేపీ భావిస్తోంది. దేశంలోని ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుల్లో ఒకరైన లియండర్ పేస్.. టెన్నిస్ డబుల్స్‌లో ప్రపంచ ఖ్యాతి పొందారు. ఒలింపిక్ మెడల్ విజేత మాత్రమే కాకుండా ఏడు ఒలింపిక్స్ గేమ్స్ ఆడిన క్రెడిట్ ఆయనదే. 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకుని టెన్నిస్‌లో ఒలింపిక్ మెడల్ గెలుచుకున్న తొలి ఆసియన్‌గా గుర్తింపు పొందారు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్లలో అనేక విజయాలను ఆయన సొంతం చేసుకున్నారు. ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్స్‌లో మూడుసార్ల చొప్పున, ఆస్ట్రేలియా, వింబుల్డన్ టైటిల్స్‌ను ఒక్కోసారి గెలుచుకోవడమే కాకుండా మెన్స్ డబుల్స్‌లో పలు టైటిల్స్ గెలుచుకున్నారు. 10 మిక్స్‌డ్ డబుల్స్ గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలుచుకుని టెన్నిస్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ డబుల్ ప్లేయర్స్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇండియాలోని ప్రముఖ టెన్నిస్ ప్లేయర్లలో ఒకరైన మహేశ్ భూపతి భాగస్వామ్యంతో అనేక విజయాలు సాధించారు పేస్. ప్రస్తుతం.. బెంగాల్ టెన్నిస్ అసోయేషన్ అధ్యక్షుడిగా లియాండర్ పేస్ ఉన్నారు.

## బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

### సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం

కోల్‌కతా,మార్చి31(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు

మొదటిపేజీ తరువాయి..

ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. ఇస్ఫహాన్‌పై వరుస దాడులు జరగడంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగుతున్నట్టు పేర్కొంది. అయితే ఈ దాడులపై ఇరాన్ ఇప్పటివరకు స్పందించలేదు. కాగా, దాడులకు దిగినట్టు తెలుస్తోంది. ఇరాన్‌పై అమెరికా భీకరంగా దాడి చేస్తూ..విధ్వంసకర పేలుడు పదార్థాలు, క్షిపణులను ఆ దేశం వినియోగిస్తున్నది. చాలా ఖరీదైన ఆ ఆయుధాల వల్ల.. అమెరికా అనూహ్య రీతిలో యుద్ధం కోసం ఖర్చు చేస్తున్నది. ఇరాన్ వార్ కోసం అమెరికా ఖర్చు చేస్తున్న గణాంకాలను పరిశీలిస్తే షాక్



ఇస్ఫహాన్‌లోని ఓ భూగర్భ కేంద్రంలో సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇరాన్ దాచినట్టు వార్తలు వస్తున్నాయి. ఆ యురేనియం నిల్వల లక్ష్యంగానే తాజా దాడులు జరిగినట్టు సమాచారం. కాగా, తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై భారీగా దాడులు చేస్తామని ఇప్పటికే ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికాతో ఒప్పందానికి అంగీకరించేది లేదని ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా అవ్వాల్సిందే. ఇరాన్ వార్ కోసం ప్రతి సెకనుకు అమెరికా సుమారు 9.8 లక్షలు అంటే 10వేల డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం యుద్ధం 31వ రోజుకు చేరుకున్నది. అమెరికా పన్నుదారులకు చెందిన సుమారు 2.63 లక్షల కోట్లు ఇప్పటి వరకు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. స్టాక్ హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఈ విషయాన్ని చెప్పారు. ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన యుద్ధం ప్రస్తుతం భీకర స్థాయికి చేరుకున్నది. ఈ యుద్ధం కోసం ప్రతి రోజు అమెరికా ప్రభుత్వం దాదాపు 8455 కోట్లు(890 మిలియన్ల డాలర్లు) ఖర్చు చేస్తున్నది. పేలుడు పదార్థాలు, ఎయిర్ ఆపరేషన్స్, నేవీ డిఎ÷-లాయ్‌మెంట్, మిస్సైల్ డిఫెన్స్, ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్‌తో అన్ని ఖర్చులు లెక్కేస్తున్నారు. ఎస్ఐపీఆర్ఐ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మునిషన్స్, మిస్సైళ్లకు ఎక్కువ ఖర్చు అవుతోంది. ప్రతి రోజు వాటి కోసం సుమారు 3040 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అంటే మొత్తం ఖర్చులో అది 36 శాతంగా ఉంది. తోమాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లు, జేడీఏఎం బాంబులు, ప్రిసిషన్ గైడెడ్ బాంబులు ఉన్నాయి. వైమానిక ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 2327.5 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రోజు వారి ఖర్చులో ఇది 27.5 శాతంగా ఉంది. నౌకాదళ ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 1475 కోట్లు ఖర్చు చేస్తున్నారు. యుద్ధ నౌకల మోహరింపు, డెస్ట్రాయర్లు, సబ్‌మెరైన్లు ఈ జాబితాలో ఉన్నాయి.

మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ థాడ్, పాట్రియాట్, ఏజిష్ బీఎండీ కోసం ప్రతి రోజు సుమారు 902 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది రోజువారీ ఖర్చులో 11 శాతంగా ఉన్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. ఇంటెలిజెన్స్, సైబర్ ఆపరేషన్స్ కోసం 427 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఐఎస్ఆర్ ఎ÷-లాట్‌ఫామ్స్, శాటిలైట్ ఇమేజ్‌లు, సైబర్ ఆపరేషన్స్ దీంట్లో ఉన్నాయి.

పర్సనల్, లాజిస్టిక్స్ కోసం ప్రతి రోజు 285 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధం ఖర్చు మితిమీరిన నేపథ్యంలో.. ఈ అంశంపై గల్ఫ్ దేశాలతో అమెరికా చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. యుద్ధ ఖర్చుల్లో గల్ఫ్ దేశాల సహాయాన్ని అమెరికా కోరే అవకాశాలు ఉన్నాయి. 1990లో జరిగిన గల్ఫ్ వార్ సమయంలో జపాన్, జర్మనీ దేశాలు అమెరికాకు సాయం చేశాయి. ప్రస్తుతం తమకు నష్ట పరిహారం చెల్లించాలని ఇరాన్ కూడా డిమాండ్ చేస్తున్నది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలను అమెరికా సాయం కోరే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం



అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

# అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి..

ఒకరోజు ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు. కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది.

# ఉచిత బస్సుతో మహిళలకు మేలు

### పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు

### ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా



అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967